## హయగ్రీవ సంస్థకు గట్టి షాక్ ఇచ్చిన చంద్రబాబు సర్కార్..!

### భూముల కేటాయింపు రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ

విశాఖపట్నం, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

హైగ్రీవ సంస్థకు గత ప్రభుత్వంలో కేటాయించిన భూముల వ్యవహారంలో కీలక నిర్ణయం తీసుకుంది. హైగ్రీవ ఫామ్ అండ్ డెవలపర్స్ కు భూముల కేటాయింపు రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు 12.41 ఎకరాల భూముల కేటాయింపును రద్దు చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. నిబంధనలకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకున్నట్లు ప్రభుత్వం గుర్తించి చర్యలు తీసుకుంది. తక్షణమే భూములను స్వాధీనం చేసుకోవాలంటే జిల్లా కలెక్టర్ ను ప్రభుత్వం ఆదేశించింది.

## స్వామివారికి పట్టు వస్త్రాల సమర్పించిన హోంమంత్రి అనిత





(7వ పేజీ నుంచి తరువాయి)

ఏర్పాట్లు చేశామని వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులు ప్రజలపై ఉండాలని ప్రార్థించడం జరిగిందని హోం మంత్రి సందర్భంగా చెప్పారు. తిరుమల తిరుపతి స్వామి వారి ప్రసాదం కూడా ఉపమాకలో అందుబాటులో మంచి విధంగా చర్యలు తీసుకుందామని సుమారు 15000 లడ్డూలను తీసుకురావడం జరిగిందని అన్నారు. ఈ లడ్డు ప్రసాదాన్ని అనితమ్మ చేతుల మీదుగా మొదటిగా పంపిణీ చేశారు. హెట్టిరో తోపాటు ఇతర సంస్థలు సాయి భజన మండలి తో పాటు పలువురు భక్తులకు మజ్జిగ,భోజనం సౌకర్యం ఏర్పాటు చేశారని చెప్పారు. ఆమెతోపాటు కూటమి నాయకులు కొప్పిశెట్టి వెంకటేష్, కురం దాసు నూకరాజు ,కొప్పిశెట్టి బుజ్జి, కొండబాబు, గోసల శ్రీకాంత్, గుర్రం రామకృష్ణ, అమలకంటి అబద్ధం, రమా కుమారి ,చించెలపు పద్దు , తోపాటు పలువురు ఉన్నారు.

### మహిళలు, చిన్న పిల్లలపై అఘాయిత్యాలకి పాల్పడితే

## కఠిన శిక్షలు : హోంమంత్రి అనిత





నక్కపల్లి, మార్చి 10,ప్రభాతవార్త:

మహిళలు, చిన్న పిల్లలపై అఘాయిత్యాలకి పాల్పడిన కేసులలో దర్యాప్తు వేగవంతం చేసి వెంటనే కఠిన శిక్షలు విధించడం జరుగుతుందని రాష్ట్ర హోం , విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత హెచ్చరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా నక్కపల్లిలో జిల్లా ఎస్పీ తుహీన్ సిన్హా ఆధ్వర్యంలో డీఎస్పీ పోతిరెడ్డి శ్రీనివాసరావు, ఎస్ బి డి ఎస్ పి అప్పారావు పర్యవేక్షణలో లో సీఐ కే. కుమార్ స్వామి సారాధ్యంలో పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన మహిళలకు మెగా అవగాహన కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన హోం మంత్రి అనిత, విశాఖ రేంజ్ డిఐజి గోపీనాథ్ జెట్టి, జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, ఎస్పీ తుహీన్ సిన్హా లకు ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా నక్కపల్లి పోలీస్ స్టేషన్ నుండి జూనియర్ కళాశాల వరకు ర్యాలీ హోం మంత్రి జండా ఊపి ప్రారంభించారు . అక్కడ నుంచి జూనియర్ కళాశాల వరకు హోం మంత్రి వంగలపూడి అనిత నడిచారు. జిల్లా లో మహిళలకు అవగాహన కల్పించుటకుగాను ప్రచార రథం ప్రారంభించి, 39 శక్తి వాహనాలు, 11 డ్రోన్లను పోలీస్ శాఖ వారికి అందించారు. ఈ కార్యక్రమంలో మంత్రి అనిత మాట్లాడుతూ మహిళల రక్షణ కొరకు ప్రభుత్వం శక్తి యాప్ ఏర్పాటు చేసిందని, ఆపదలో ఉన్న మహిళలు, ఆడపిల్లలు 112 ఫోన్ చేసి పోలీసు వారి సహాయాన్ని పొందువచ్చునని తెలిపారు. శక్తి టీములు పట్టణాల్లో ఐదు నుండి పది నిమిషాలలో, గ్రామీణ ప్రాంతంలో 10 నుండి 15 నిమిషాలలో ఫోన్ వచ్చిన ప్రాంతానికి చేరుకొని సహాయం అందిస్తాయని చెప్పారు. ఆడపిల్లలు మహిళలపై అఘాయిత్యాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అటువంటి కేసులపై విచారణ వేగవంతం చేసి మూడు నెలల లోపునే శిక్ష పడేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి వారి ఆదేశాల మేరకు యువత చెడిపోవుటకు మూల కారణమైన గంజాయి, డ్రగ్స్ పై కఠిన చర్యలు తీసుకొని చాలావరకు అరికట్టినట్లు తెలిపారు. ప్రభుత్వం ఏర్పడే నాటికి 11వేల ఎకరాలు సాగు గల గంజాయి పంటను కఠిన చర్యలు అనంతరం 90 ఎకరాలకు పరిమితం చేయగలిగినట్లు తెలిపారు. గంజాయి పంట సాగు పై నిరంతర నిఘా కొరకు ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, జిల్లాలో 39 చెక్ పోస్టు ఏర్పాటు చేసి నిరంతర నిఘా కొనసాగించడం ద్వారా గత ఆరు నెలలలో ఎనిమిది వేల కేజీల గంజాయిని, 490 మందిని పట్టుకున్నామని తెలిపారు, దీనికి సంబంధించి 19 వాహనాలు సీజ్ చేశామని చెప్పారు. పిల్లలు డ్రగ్స్ బారిన పడకుండా తల్లిదండ్రులు, సమాజం నిరంతర పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. ముఖ్యంగా మగ పిల్లలు డ్రగ్స్ బారిన పడకుండా చూసుకోవాలన్నారు. డ్రగ్స్ వాడిన, పండించిన, రవాణా చేసిన, వ్యాపారం చేసినా కఠిన శిక్షలు పడుతున్నాయని హెచ్చరించారు. గంజాయి వ్యాపారం చేసిన వారి ఆస్తులు జప్తు చేయడం జరుగుతుందని తెలిపారు. కుటుంబంలో అబ్బాయి తో పాటు అమ్మాయిని కూడా సమానంగా పెంచాలని, వారికి విద్య అందించాలని, వారు స్వతంత్రంగా జీవించే అవకాశాన్ని, ఆర్థిక స్వతంత్రాన్ని అందించాలని తెలిపారు. అమ్మాయిలు ప్రస్తుత సమాజంలో జాగ్రత్తగా ఉండాలని, మోసం చేసే వారి పట్ల జాగరూకతతో మెలగాలని సూచించారు. విశాఖ రేంజ్ డిఐజి గోపీనాథ్ జెట్టి మాట్లాడుతూ జిల్లాలో మహిళా రక్షణకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. గంజాయి, డ్రగ్స్ నివారణ, మహిళలు చిన్నపిల్లలపై అఘాయిత్యాల నిరోధం, సైబర్ నేరాల నివారణ మూడు అంశాలకు అధిక ప్రాధాన్యం ఇస్తూ పోలీస్ శాఖ పనిచేస్తుందని తెలిపారు. వంద రోజులలో కఠిన చర్యలు తీసుకొని గత సంవత్సరం జూలై నెల నాటికి 93 ఎకరాలకు గంజాయి పంటను పరిమితం చేయడం జరిగిందన్నారు. గిరిజనులను ప్రత్యామ్నాయ పంటలు వేసుకునేలా ప్రోత్సహించడం జరిగిందని, ఈ సంవత్సరం మిగిలిన రైతులను కూడా ఇతర పంటల వేసుకొని ఆర్థికంగా లాభపడే విధంగా ప్రోత్సహించి గంజాయి సాగును పూర్తిగా నిర్మూలించడం జరుగుతుందన్నారు. గంజాయి రవాణా అరికట్టుటకు 39 చెక్పోస్టులు ఏర్పాటు చేయడం జరిగిందని, 30 ప్రత్యేక టీములు ఏర్పాటు చేసి కేసుల్లో సంబంధం ఉన్న వ్యక్తులను పట్టుకోవడం జరిగిందని, 47 కేసులలో శిక్షలు పడ్డాయని, అందులో 25 కేసులు పది సంవత్సరాల పైబడి కారాగార శిక్ష విధించినట్లు తెలిపారు. గంజాయి కేసుల్లో శిక్ష పడ్డ వారి ఆస్తులను జప్తు చేయడం జరిగిందన్నారు. మహిళల రక్షణ, వారిపై వేధింపులు నిరోధించడంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పాఠశాలలు, కళాశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందన్నారు. ప్రజలు సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మహిళలు చిన్నపిల్లలపై అఘాయిత్యాలు చేసిన కేసులలో దర్యాప్తు వేగవంతం చేసి తక్కువ కాలంలోనే శిక్షలు పడేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ తుహిన్ సిన్హా మాట్లాడుతూ జిల్లాలో మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. గంజాయిని పూర్తిగా అరికట్టడం జరిగిందని, గంజాయి నిరోధించడంలో తీసుకునే చర్యలపై పోలీస్ శాఖ పూర్తి మద్దతు ఇస్తుందన్నారు. సహాయం కావలసిన మహిళలు 112 నంబర్లకు ఫోన్ చేసి పోలీసు శాఖ సహాయం పొందవచ్చునని తెలిపారు. శక్తి టీం లకు 39 వాహనాలు అందించి, వారిని కంట్రోల్ రూమ్ తో అనుసంధానం చేయడం జరిగిందని తెలిపారు. వారు ఫోన్ కాల్ వచ్చిన వెంటనే స్పందించి సహాయం అందిస్తారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలోఅనకాపల్లి జిల్లా పోలీసు విభాగంలోని 13 మంది అధికారులకు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నందుకు గాను రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత చేతుల మీదుగా సత్కరించారు. అనంతరం హోం మంత్రి వంగలపూడి అనితను జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో డీఐజీ గోపీనాథ్, జెడ్పి జిల్లా కలెక్టర్ ,విజయ కృష్ణన్ ల చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు. అనంతరం హోం మంత్రి డిఐజి జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీలను సత్కరించారు. వారు చేపట్టిన ఈ అద్భుత కార్యక్రమాన్ని పట్ల అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర హౌసింగ్ బోర్డ్ చైర్మన్ తాతయ్య బాబు నాయుడు తోపాటు అదనపు ఎస్పీ ఎం.దేవప్రసాద్, ఎస్.బి డి.ఎస్.పి బి.అప్పారావు, నర్సీపట్నం సబ్ డివిజన్ డి.ఎస్.పి పి.శ్రీనివాసరావు, పరవాడ సబ్ డివిజన్ డిఎస్పి వి.విష్ణు స్వరూప్, మహిళా పి.ఎస్ డిఎస్పి ఈ.శ్రీనివాసులు, డి.టి.సి డిఎస్పి బి.మోహన రావు, ట్రైనీ డిఎస్పి కృష్ణ చైతన్య, నక్కపల్లి ఇన్స్పెక్టర్ కె.కుమార్ స్వామి, నక్కపల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్.రామకృష్ణ, జి అప్పన్న, గఫూర్, ప్రేమ్ కుమార్, జిల్లా సిఐలు, ఎస్సైలు, విద్యార్థులు మహిళలు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

### 136 మందికి చికిత్స 43 మందికి విశాఖ తరలింపు

### ప్రజా క్షేమమే లక్ష్యంగా పోలీసు శాఖ పనిచేస్తుంది : ఏఎస్పి నవజ్యోతి మిశ్రా,సీఐ వరప్రసాద్





గూడెంకొత్తవీధి మార్చి 10 ప్రభాతవార్త :

మండలంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో శంకర్ పౌండేషన్ కంటి ఆసుపత్రి వారిచే ఉచితంగా నిర్వహించిన కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది.మారుమూల గ్రామాల నుండి కంటి సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న 136 మంది రోగులకు చికిత్స అందించారు. వారిలో 43 మందికి కంటి పరీక్షలు నిర్వహించి అదనపు వైద్యం అందించేందుకు ఉచితంగా బస్సులో విశాఖపట్నం తరలించారు. విశాఖపట్నం తరలించిన వారికి ఉచితంగా వైద్యం వసతి సదుపాయం ఉచిత బస్సు సదుపాయం కల్పించనున్నట్లు జీకేవీధి సర్కిల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చింతపల్లి ఏఎస్పి నవజ్యోతి మిశ్రా ముఖ్యఅతిథిగా పాల్గొని గిరిజనులతో మాట్లాడారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో గిరిజనులకు అన్నివేళలా సహకారం ఉంటుందని శాఖ ఆధ్వర్యంలో అందిస్తున్న అవకాశాలను గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఫ్రెండ్లీ పోలీసింగ్ లో భాగంగా మరిన్ని కార్యక్రమాలు చేసేందుకు పోలీసు శాఖ నిరంతరం కృషి చేస్తుందన్నారు.పోలీసులకు అన్ని విధాల సహకరించి మామేకం కావాలని ఆప్యాయతను పంచుకున్నారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని గ్రామాల అభివృద్ధి స్వయం అభివృద్ధి లక్ష్యంగా ఆలోచన చేయాలని సూచించారు.యువతకు అందిస్తున్న ఉపాధి అవకాశాలను వినియోగించుకొని ఆర్థిక అభివృద్ధిని పెంపొందించుకోవాలన్నారు. పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా కంటి వైద్య శిబిరానికి మారుమూల ప్రాంతాల నుండి గిరిజనులు తరలిరావడం సంతోషమని నిరంతరం ప్రజా క్షేమమే లక్ష్యంగా పోలీసు శాఖ పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ అప్పలసూరి,జీకేవీధి దారకొండ ప్రభుత్వ వైద్యులు డీకే హిమబిందు,అచ్యుత్, వినయ్,వైద్య సిబ్బంది,సచివాలయ సిబ్బంది మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన ప్రపంచ వినియోగదారుల వారోత్సవాలు.



చింతపల్లి మార్చి 10 ప్రభాతవార్త.

ప్రపంచ వినియోగదారుల హక్కుదినాన్ని మార్చి 15 వరకు నిర్వహిస్తున్నట్లు జిల్లా వినియోగదారుల సమైక్య చైర్మన్ బూడిద చిట్టిబాబు తెలిపారు. సోమవారం స్థానిక గురుకుల పాఠశాల లో వినియోగదారుల హక్కు చట్టంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వినియోగదారుల హక్కు చట్టం 1986 ఆధారంగా వినియోగదారులు వారి హక్కును ఉపయోగించుకోవచ్చును అన్నారు. వినియోగదారులు కొన్న వస్తువుల్లో గాని, నాణ్యత ప్రమాణంలో గాని తేడా వస్తే వినియోగదారుల సంఘాన్ని సంప్రదించవచ్చునన్నారు. ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన స్థానిక ఎస్సై వెంకటరమణ మాట్లాడుతూ విద్యార్థులు అన్ని రంగాల్లో ముందుకు రావాలని మంచి భవిష్యత్తును ఏర్పాటు చేసుకోవాలని ఆకాంక్షించారు గంజాయి సారా వంటి చెడు మార్గాలకు దూరంగా ఉండాలన్నారు. మంచి స్నేహితులతో పరిచయాలు పెంచుకుంటే మంచి బుద్ధులు అలవాడతాయన్నారు. ప్రతి ఒక్కరు వినియోగ హక్కు చట్టంపై అవగాహన చేసుకోవాలన్నారు. వినియోగదారుల చట్టంపై అవగాహన పెంచుకొని స్నేహితులకు తల్లిదండ్రులకు గ్రామస్తులకు చైతన్యపరచాలన్నారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ కెవి రామేశ్వరం, అధ్యాపకులు పద్మ కుమారి, చింతపల్లి వినియోగదారుల మండల అధ్యక్షుడు పనసల చిట్టిబాబు, సంఘ సభ్యులు భాస్కరరావు, రంగారావు, చంద్రరావు, జగ్గారావు శెట్టిపల్లి రాజారత్నం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## సిపిఎం పార్టీ ప్రజా చైతన్య యాత్రలు.

### సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కోనంగి చిన్నయ్య పడాల్.



చింతపల్లి మార్చి 10 ప్రభాతవార్త.

ప్రజా సమస్యలపై ప్రజా చైతన్య యాత్రలు ఈనెల 25 వరకు సిపిఎం పార్టీ చేస్తుందని ఆ పార్టీ మండల జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు బోనంగి చిన్నయ్య పడాలి తెలిపారు. సోమవారం అయిన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గ్రామాల్లో సమస్యలు కోకోలుగా ఉన్నాయని అన్నారు. సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ ప్రజా చైతన్య యాత్రలు ప్రజా సమస్యలను అధ్యయనంపై ఇచ్చిన పిలుపుమేరలో చింతపల్లి మండలం కొత్త వీధిలోని గిరిజన సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నామన్నారు. గత 35 సంవత్సరాల నుంచి గిరిజనులు సాగు చేస్తున్న భూములను వారు సందర్శించామన్నారు. ప్రభుత్వాలు మారుతున్నప్పటికీ ఇప్పటివరకు ఆ గ్రామంలోని గిరిజనులకు పట్టాలు ఇవ్వలేదని అన్నారు. గ్రామంలో సుమారు 25 కుటుంబాలు 40 సంవత్సరాల నుంచి భూములు సాగు చేస్తున్నప్పటికీ భూములకు పట్టాలు మంజూరు చేయలేదన్నారు. గ్రామానికి మంజూరైన రోడ్డును కూడా ఇంతవరకు ప్రారంభించలేదని ఆయన మండిపడ్డారు. కొత్త రేషన్ కార్డులు లేని కుటుంబాలు అనేకం గ్రామాల్లో ఉన్నాయన్నారు. పక్కా గృహాలు లేని గిరిజనులకు 500000 ఇచ్చి గృహాలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామాల్లో తాగునీటి సమస్య అధికంగా ఉందని నీటిపారుదల శాఖ త్రాగునీటిని అందించేందుకు ప్రత్యామ్నాయ మార్గాలను చూడాలన్నారు. గ్రామాలలో మౌలిక సమస్యలతో పాటు వ్యక్తిగతల సమస్యలు కూడా తీవ్రతనంగా ఉన్నాయన్నారు. దీనిపై ఈనెల 25 వరకు సిపిఎం పార్టీ ప్రజా సమస్యల పైన ప్రజా చైతన్య యాత్రలు చేస్తున్నామని, 25న అన్ని మండల కార్యాలయాల్లో ప్రజల సమస్యలను ముందుంచి ధర్నాలు చేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ ధర్నాల ద్వారా ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయునట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మజ్జి రాంబాబు, చైతన్య, లక్కీ భీమరాజు, వంతల రాంబాబు లక్కీ షర్మిల, బురిడీ సోమేశ్ కుమార్, లోత సావిత్రి మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

## వేసవిలో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు





### ఎంపీడీవో ఉమామహేశ్వరరావు

గూడెంకొత్తవీధి మార్చి 10 ప్రభాతవార్త :

వేసవికాలంలో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని కార్యదర్శులకు సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లకు ఎంపీడీవో ఉమామహేశ్వరరావు ఆదేశించారు.సోమవారం జీకేవీధి మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఆర్డబ్ల్యుఎస్ జేఈ కళ్యాణ్ ఇతర సిబ్బందితో అత్యవసర సమావేశం నిర్వహించారు. మండలంలో త్రాగునీటి ఎద్దడి లేకుండా గ్రామాలలో త్రాగునీటి సమస్యలను గుర్తించి మరమ్మతులు చేపట్టాలన్నారు.జలజీవన్ మిషన్ ఆధ్వర్యంలో మంజూరైన పథకాలను పర్యవేక్షించి సమస్యలు లేకుండా సరిచేయాలన్నారు. ఎప్పటికప్పుడు గ్రామాలలో త్రాగునీటి సమస్యలు లేకుండా పరిశీలించి వాటి వివరాలను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ పాపారావు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పంకజ్ కుమార్ మీనా (ఏఎస్పి) ఆధ్వర్యంలో ఫ్రెండ్లీ పోలీసింగ్



మోతుగూడెం ప్రభతవార్త మార్చి:10

చింతూరు ఏ యస్ పి పంకజకుమార్ మీనా ఆధ్వర్యంలో సోమవారం చింతూరు మండలం లోని మారుముల గ్రామమైన కలిగొండ గ్రామంలో అరెస్ట్ కాబడిన మావోయిస్టు కాక కన్నయ్య ఊరులో లో ఫ్రెండ్లీ పోలీసింగ్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో వృద్ధులకు దుప్పట్లు,బట్టలు, పిల్లలకు బిస్కెట్ ప్యాకెట్ లు, స్నాక్స్ పంపిణీ చేశారు.ఆ గ్రామం లో వృద్ధులకు, వికలాంగులకు, వితంతువు లకు పెన్షన్ లు వస్తుంది, లేనిది తెలుసు కున్నారు.ఈ కార్యక్రమం లో సి ఐ తెల్లం దుర్గా ప్రసాద్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కారు-బైక్ ఢీ కొన్న ప్రమాదంలో పాడేరు కేబుల్ వేమగిరి రమేష్ దుర్మరణం







పాడేరు,మార్చ్10,ప్రభాతవార్త:

పాడేరు పట్టణానికి చెందిన కేబుల్ అపరేటర్,టి వి మెకానిక్ వేమగిరి రమేష్ దుర్మరణం చెందారు.సోమవారం విశాఖపట్నం నుంచి పాడేరు ద్విచక్రవాహనంపై వస్తున్న కేబుల్ రమేష్ పాడేరు నుంచి మైదానం ప్రాంతానికి వెళుతున్న క్వాలిస్ కారు గరికిబంధ చెక్ పోస్టు దాటిన మలుపువద్ద ఎదురెదురుగా వస్తూ డీ కొన్నాయి.ఈ ప్రమాదంలో పాడేరు వస్తున్న కేబుల్ రమేష్ కు తీవ్ర గాయాలు పలు కావడంతో హుటా హుటిన అనకాపల్లి ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ కేబుల్ ఆపరేటర్ వేమగిరి రమేష్ మృతి చెందారు.ఈ ప్రమాదంపై పోలీసులు కేసు నమోదు చేసి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు.కారు - బైక్ ఢీ కొన్న ప్రమాదంలో బైకు పూర్తిగా ధ్వంసం అయింది.మంగళవారం పాడేరులో రమేష్ కు అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

## వినతులను గడువులోగా పరిష్కరించాలి

(7వ పేజీ నుంచి తరువాయి)

కె ఎస్ విశ్వనాథన్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం వి ఎం ఆర్ డి ఎ కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్ కి పలువురు బాదితులు తమ వినతులు అందజేశారు. బాధితుల సమస్యలు స్వయంగా విని ఆయా అంశాలపై సంబంధిత అధికారులకి వివరించి, ఆయా సమస్యలు సత్వరమే పరిష్కరించేలా చూడాలని ఆదేశించారు. ఎక్కువగా వచ్చే ప్రైవేట్ లే అవుట్ లకి చెందిన ప్లాట్ ల విషయంలో వచ్చిన ఫిర్యాదులపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజాదర్బార్ కి ఒకసారి వచ్చిన ఫిర్యాదు తో మరలా వారు మరోసారి రాకుండా చూడాలని సూచించారు. మాస్టర్ ప్లాన్ కి సంబంధించిన పలు అభ్యంతరాల పై పలువురు ఫిర్యాదులు చేశారు. వాటిని త్వరలో పరిశీలిస్తామని చెప్పారు. సోమవారం ప్రజా దర్బార్ కి మొత్తం 16 ఫిర్యాదులు వచ్చాయి. వీటిలో 4 పరిపాలన, 11 ప్లానింగ్, 1 రెవెన్యూ విభాగాలకు సంబంధించిన ఫిర్యాదులు అందాయి.

## కలెక్టర్ ను కలిసిన కాకినాడ సీఈవో



పాడేరు,మార్చి10, ప్రభాతవార్త:

కాకినాడ జిల్లా... జిల్లా పరిషత్ సీఈవో వివివిఎస్ లక్ష్మణరావు సోమవారం జిల్లా కలెక్టర్ ఎస్ దినేష్ కుమార్ ను కలెక్టర్ ఛాంబర్ లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రంపచోడవరం చింతూరు డివిజన్ల పరిధిలో గల మండలాల్లో కాకినాడ జిల్లా పరిషత్ తరపున చేపట్టిన వివిధ పథకాల అమలు, వాటి పురోగతిపై చర్చించారు.

## పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మూడు రోజుల శిక్షణ





పాడేరు,మార్చ్10,ప్రభాతవార్త:

పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జిల్లా కలెక్టర్ ఏఎస్ దినేష్ కుమార్ ఆదేశాల మేరకు : జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ %డ% మహిళా సాధికారిక శాఖ మరియు జాతీయ సేవా పథకం ఎన్ఎస్ఎస్ వారి ఆధ్వర్యంలో " లైఫ్ సేవియర్ " లో భాగంగా ఫైర్ సేఫ్టీ. హెల్త్ అండ్ హైజెనిక్ ,సెల్ఫ్ డిఫెన్స్ సి పి ఆర్ అనే అంశాలపై మూడు రోజులు శిక్షణా కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వనము చిట్టి అబ్బాయి సోమవారం ప్రారంభించారు. ప్రిన్సిపాల్ మాట్లాడుతూ యువతీ యువకులకు ఈ అంశాల పట్ల శిక్షణ అవసరమని మరియు అత్యవసర పరిస్థితులలో మీరు కొంతమందికి అవగాహన కల్పించగలుగుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యూ ఏసీ కోఆర్డినేటర్ పి.కోటేశ్వరరావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి సంస్థ కన్వీనర్ డాక్టర్ పి.రోహిణి, కోఆర్డినేటర్ పి నవీన్ డిగ్రీ కళాశాల మహిళా సాధికారిక శాఖ కన్వీనర్ సుమిత్ర మెంబర్స్ కే నిర్మల యు వారిజ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ జి గౌరీ శంకర్రావు, సిహెచ్ అచ్యుత్, గోవిందరాజు ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

### సెల్లుంపుట్ పాఠశాలలో సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా

## ఘన నివాళులు అర్పించిన ఉపాధ్యాయులు విద్యార్థులు



ముంచంగి పుట్టు మార్చి 10, ప్రభాతవార్త:::

మార్చి 10న సంఘసంస్కర్త, ఈ దేశపు మహిళా ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా అల్లూరి సీతారామరాజు జిల్లా, ముంచంగిపుట్టు మండలం, సెల్లుంపుట్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో విరామ సమయంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు బోధనేతర సిబ్బంది ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మ్యెశ్యా. ధర్మారావు, ఉపాధ్యాయులు రెయ్యల కామేష్ లు ఈ దేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయుని సావిత్రిబాయి పూలే జీవిత చరిత్ర విశేషాలను విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయడం జరిగింది. అదేవిధంగా పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఆశాంజలి, సంజు కుమార్, రమ్యశ్రీ, అనిత కుమారి, మీనాక్షి, కవిత, అరుణ, రంజిత్, కావ్య, మంజునాథన్, పర్ణిత, సాయికిరణ్, నందినిక తదితరులు మాట్లాడుతూ:- సావిత్రిబాయిని స్పూర్తిగా తీసుకొని భవిష్యత్తులో సమాజ విద్యాభివృద్ధికి తాము కూడా తమ పరిధిలో ఎంతో కొంత సాయపడతామని, పేద బడుగు బలహీన వర్గాల ప్రజల అభ్యున్నతికి పాటుపడతామని తెలిపారు.

## సి పి ఎల్ టోర్నీ విజేతగా నిలిచిన వి.ఆర్ పురం వారియర్స్





చింతూరు మార్చి 10 ప్రభాత వార్త.

చింతూరు క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తొలి గ్రెజ్ బాల్(మ్యాచ్ బాల్ )క్రికెట్ టోర్నమెంట్ విజేతగా వి.ఆర్ పురం వారియర్స్ నిలిచింది. ఈ క్రికెట్ టోర్నీ ని ఐపిల్ తరహాలో చింతూరు డివిజన్ లో మంచి ప్రతిభ కనపరుస్తున్న క్రీడాకారులను వేలం వేసి ఎంపిక చేసుకుని చింతూరు క్రికెట్ క్లబ్, ఆర్ జె స్ట్రైక్ ఫోర్స్,యటపాక వారియర్స్, మోతుగూడెం క్రికెట్ క్లబ్,తుమ్మల టైగర్స్, వీఆర్ పురం చాలంజర్స్ జట్లుగా విభజించి లీగ్స్ పద్ధతిలో ఈ టోర్నీ నిర్వహించగా పాయింట్ల పట్టికలో లీగ్ దశలో పరాజయం లేకుండా 10పాయింట్లతో ముందంజలో ఉన్న వి.ఆర్ పురం వారియర్స్ తో 8పాయింట్లతో రెండవ స్థానంలో నిలిచిన చింతూరు క్రికెట్ అసోసియేషన్ టీమ్ ఫైనల్ కు చేరుకోగా సోమవారం టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేసిన వి.ఆర్ పురం వారియర్స్ నిర్ణత 20ఓవర్లలో 222 పరుగులు 8వికెట్లు కోల్పోయి చేసింది.భారీ చేదనలక్ష్యంగా బరిలోకి దిగిన సి సి ఏ 191పరుగులు చేయగా వి .ఆర్ పురం వారియర్స్ జట్టు 31 పరుగుల తేడాతో సి పి ఎల్ టోర్నీ సీజన్ 1 విజేత గా నిలిచింది. అనంతరం సిపిల్ టోర్నీ నిర్వాహకులు విజేతలుగా నిలిచిన జట్లకు విన్నర్, రన్నర్ కప్ లతో పాటు మొదటి బహుమతి గా రూ.30000/-, ద్వితీయ బహుమతి రూ. 20000/- దాతల సహాయంతో అందించారు. బహుమతి కార్యక్రమంలో వైస్ ఎం పి పి చిన్ని, మడివి రాజు (జనసేన ) సీనియర్ క్రికెట్ క్రీడాకారులు షాహింషా,సొంది నాగేశ్వరరావు,చిన్నబ్బి,సి సి ఎ గణేష్,ప్రదీప్,రమేష్. పి,సూరి,బుచ్చిరాజు,శంకర్, సురేష్ పిసి, గంగారాజు, బిట్టు, అంజు, అర్జున్, వర్షిత్,పాల్గొన్నారు.

## విద్యుత్ భారాన్ని ప్రజలపై మోపితే సహించేది లేదు.

### ప్రజలను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం.

### సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పాంగి ధనుంజయ్.



చింతపల్లి మార్చి పది ప్రభాతవార్త.

ప్రజలకు అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ప్రజలపై విద్యుత్ భారాన్ని మోపాలని చూస్తుందని దీన్ని ప్రజలు సహించేది లేదని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పాంగి ధనుంజయ్ మండిపడ్డారు. సోమవారం చింతపల్లి మండల కేంద్రం వద్ద ఆ పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు విద్యుత్ బిల్లులను దహనం చేస్తూ నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్దుబాటు చార్జీల పేరుతో ఆంధ్రప్రదేశ్ కూటమి ప్రభుత్వం సుమారు 8 వేలకోట్లకు పైగా ప్రజలపై విద్యుత్ భారాన్ని మోపెందుకు సిద్ధపడిందని ఇది ప్రజలకు మోసం చేయడం కాదా అని ప్రశ్నించారు.అనేక వాగ్దానాలు ఎన్నికలకు ముందు ఇచ్చిన కూటమి నాయకులు ప్రభుత్వం ఏర్పాటు తర్వాత వచ్చే నెల నుండి విద్యుత్ చార్జీలను పెంచబోతున్నారని ఈ విధానం సామాన్య ప్రజల నడ్డి విరచాలని చూస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ట్రూ అప్ చార్జీల పేరుతో , వ్యాపార, వాణిజ్య రంగాలతో పాటు సామాన్య ప్రజలపై కూడా అధిక విద్యుత్ భారాన్ని మోపే చర్యలు చేపడుతుందని ఈ విధానానికి సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు గత ప్రభుత్వం చేసిన ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మాట్లాడిన కూటమి నాయకులు ఇప్పుడు గత ప్రభుత్వం తీరులోనే పాలనను కొనసాగిస్తున్నదని విమర్శించారు. అంతేకాకుండా అవే ప్రజా వ్యతిరేక నిర్ణయాలు అమలు చేస్తున్నారు తప్ప, ప్రజలకు మేలు చేసే విధానాలు లేవని విమర్శించారు. అందుకోసం నూతన విద్యుత్ విధానాన్ని అమలు చేయకూడదని, విద్యుత్ భారాన్ని సామాన్య ప్రజలపై మోపాల్ ని చూస్తే కూటమి ప్రభుత్వం ప్రజల వ్యతిరేకతను చూడక తప్పదని అన్నారు. అందుకోసం తక్షణమే ఈ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని లేదంటే రాష్ట్రవ్యాప్తంగా రాబోయే రోజుల్లో విద్యుత్ బారాలపై వ్యతిరేకంగా ఉద్రతమైన పోరాటాలు జరుగుతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు సాగిన చిరంజీవి ,మజ్జి రాంబాబు, నాగేంద్ర విద్యుత్ వినియోగదారులు పాల్గొన్నారు.

### ప్రజా పోరాటాలకి గిరిజనులను ఐక్యం చేయడమే

## ముత్యం ఇచ్చే ఘనమైన నివాళి - సిపిఎం



చింతూరు, మార్చి 10 ప్రభాతవార్త.

ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల పైన, ప్రజల్ని చైతన్యం చేయడం , ఏజెన్సీ ప్రాంత హక్కులు చట్టాలు కాపాడుకోవడం కొరకు ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు గిరిజనులను ఐక్యం చెయ్యటం, ప్రజా పోరాటాల నిర్వహించడమే అమరజీవి పత్రా ముత్యం కిచ్చే ఘనమైన నివాళి అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి పల్లపు వెంకట్ తెలిపారు.సోమవారం తుమ్మల గ్రామంలో కామ్రేడ్ మొట్టం రాజయ్య అధ్యక్షతన అమరాజీవి పత్రా ముత్యం 11వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ మండల కార్యదర్శి పల్లపు వెంకట్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు సీసం సురేష్ లు మాట్లాడుతూ తుమ్మల చిడుమూరు ప్రాంతంలో గిరిజనులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై పత్రా ముత్యం ఎర్రజెండా చేత పెట్టి ప్రజా పోరాటాలు నిర్వహించి సమస్యల పరిష్కారంలో ప్రజలకు అందుబాటులో ఉండడంలో గొప్ప నాయకుడుగా ఉండేవాడిని కొనియాడారు. కేంద్ర పోస్టల్ డిపార్ట్మెంట్లో పనిచేస్తూ సిపిఎం విధానాలకి ఆకర్షితులై ప్రజల అభివృద్ధికి గ్రామాల్లో మౌలిక సౌకర్యాల పరిష్కారానికి అధికారులతో పోరాడేవాడని తెలిపారు. డోలు కొయ్యలు కలని కళాకారులని దేశానికి పరిచయం చేసి తుమ్మల గ్రామానికి మంచి పేరుని తీసుకొచ్చారని తెలిపారు. అటువంటి నాయకుడిని నరహంతక నక్సలైట్లు అర్ధరాత్రి హత్య చేసే ఈ ప్రాంత ప్రజలకు అన్యాయం చేశారని అన్నారు. ప్రస్తుతం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గిరిజనులని విచ్చిన్నం చేసి ఏజెన్సీ ప్రాంత సంపదలను కార్పొరేట్లకు దోచిపెట్టడమే కాకుండా, గిరిజనుల అభివృద్ధికి పాటుపడడం లేదని తెలిపారు. ఇటువంటి తరుణంలో ఏజెన్సీ ప్రాంత హక్కుల చట్టాలు కాపాడుకునేందుకు, గిరిజనుల అభ్యున్నతికి గిరిజన ఐక్యం చేసే ప్రజా పోరాటాల నిర్వహించడమే ముత్యం కు ఇచ్చే ఘనమైన నివాళి అని, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తుమ్మల ఎంపీటీసీ వేక రాజ్ కుమార్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు లక్ష్మణ్, మండల కమిటీ సభ్యులు పత్రా రమేష్, మొట్టమ్ నాగేశ్వరావు,శాఖా కార్యదర్శులు లెనిన్, గణేష్, పొద్దయ్య, కిట్టయ్య, దుర్గారావు, కుటుంబ సభ్యులు రాధాకృష్ణ, పాపారావు, జయ తదితరులు పాల్గొన్నారు.

# కసింకోట మండల పరిషత్ కార్యాలయంలో సోషల్ ఆడిట్



కసింకోట, మార్చి 10, ప్రభాతవార్త

కసింకోట మండల పరిషత్ ఆఫీస్ కార్యాలయం నందు సోమవారం సోషల్ ఆడిట్ 2023-2024 సంబంధించి కన్వర్జేన్స్ మీటింగ్ నిర్వహించారు. ఈ కార్యక్రమం స్టేట్ రిసోర్స్ పర్సన్ ఏం. నాగరాజు గత సంవత్సరం జరిగిన ఉపాధి హామీ పథకం పనులు వేతనాల రూపంలో 13 కోట్లు మెటీరియల్ రూపంలో 3.63 కోట్లు ఖర్చు చేయడం జరిగిందని చెప్పారు. అవన్నీ కూడా గ్రామ స్థాయిలోఅన్ని గ్రామపంచాయతీలో చేపట్టిన పనులు ఎస్.ఆర్పి డి ఆర్ పి తనిఖీ చేసి దాని సమగ్ర నివేదిక ప్రజా ప్రతినిధి సమక్షంలో గ్రామసభలో మండల పరిషత్ నందు ప్రజా వేదిక నందు తెలియజేసే వివరించడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో నేటి నుంచి పది రోజులు నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో వివి కుమార్ తెలియజేశారు పంచాయతీరాజ్ డిపార్ట్మెంట్ హౌసింగ్ ఏ ఈ శ్రీనివాస్ గతంలో పని చేసిన శివ సత్యనారాయణ ప్రస్తుతం శ్రీనివాసరావు ఇంజనీరింగ్ అసిస్టెంట్ కామేశ్వరరావు గ్రామ సచివాలయం ఇంజనీరింగ్ అస్టెంట్స్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్స్ మరియు టెక్నికల్ అసిస్టెంట్ అందరూ పాల్గొన్నారు. ప్రతి గ్రామ పంచాయతీలో అందరికీ తెలియజేసే గ్రామ సభలు నిర్వహించవలసిందిగా తెలియ చేశారు.

# నర్సీపట్నంలో అంగన్వాడీలు ఆందోళన కార్యక్రమం

నర్సీపట్నం,మార్చి 10,ప్రభాతవార్త:




అంగన్వాడీల పోరాటంపై పోలీసు నిర్బంధాన్ని ఖండించడంతో పాటు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలంటూ సోమవారం అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ముందుగా ఎన్టీఆర్ స్టేడియం నుండి ఆర్డీవో కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చి ఆందోళన చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి అడిగర్ల రాజు మాట్లాడుతూ గత సమ్మె కాలంలో అంగన్వాడీలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరుతూ విజయవాడ వెళుతున్న అంగన్వాడీలపై ప్రభుత్వం పోలీసులతో ఇళ్ళలోను, రోడ్లపై నిర్బంధించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ప్రధానమైన వేతన సమస్యను పరిష్కరించకుండా వయసు రెండేళ్ళు పెంచి గతంలో అంగీకరిచని సరైన విదానం లేని గ్రాడ్యూటీని అమలు చేస్తామని ప్రభుత్వం ప్రకటించడం అంగవ్వాడీలను మోసగించడేమ అవుతుందన్నారు. అలాగే మినీ సెంటర్లను మెయిన్ సెంటర్స్గా చేస్తామని నేటికీ అమలు కాలేదన్నారు. గౌరవ వేతనం ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగులను కారణం చూపి కనీసం ఒంటరి మహిళలకు, వికలాంగులు అయిన కుటుంబ సభ్యులకు పెన్షన్లు ఇవ్వడం లేదన్నారు. అలాగే రేషన్ కార్డులు తొలగించడంతో అంగన్వాడీల ఆరోగ్యశ్రీ నోచుకోలేకపోతున్నారు. కావున ప్రభుత్వం స్వదించి అంగన్వాడీల సమస్యలు పరిస్కారం చేయాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం, గొలుగుండ ప్రాజెక్టు నాయకులు వి.సామ్రాజ్యం, పి. వరలక్ష్మి, ఆర్. కృష్ణవేణి, రమణమ్మ, హైమా, శాంతికుమారి తదితరులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర స్వామిని దర్శించుకున్న వైకాపా నేత 'వీసం'



నక్కపల్లి,మార్చి 10,ప్రభాతవార్త:

ఉపమాక వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణోత్సవంలో భాగంగా రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు వీసం రామకృష్ణ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు. సోమవారం తెల్లవారుజామున స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనతోపాటు మండల పరిషత్ ఉపాధ్యక్షులు వీసం నానాజీ, శ్రీనివాసరావు, రాజు, మేడేటి శంకర్ ,పోతంశెట్టి రాజేష్, కొల్లాటి బుజ్జి ,పార్వతిలతోపాటు పలువురు దర్శించుకున్నారు.

# ప్రత్యేక ఆకర్షణ..!



నక్కపల్లి,మార్చి 10,ప్రభాతవార్త:

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా నక్కపల్లిలో జరిగిన ఒక కార్యక్రమంలో రాష్ట్ర హోం మంత్రి వంగల పూడి అనిత చేతుల మీదుగా మహిళల భద్రత వాహనాలలో ప్రారంభించడంతోపాటు మొదటిగా ఆ వాహన నడిపారు. ఆ నడిపిన సందర్భం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం నేరాలను నిఘా విభాగంలో భద్రపరిచే డ్రోన్ కెమెరాలను సంబంధిత నిర్వాహకులకు అందజేశారు. డీఐజీ గోపీనాథ్ జెట్టి, ఎస్పీ తుహిన్ సిన్హా, డి.ఎస్.పి పోతిరెడ్డి శ్రీనివాస్, సీఐ కె.కుమార్ స్వామిలు ఉన్నారు.

# గుండెపోటుతో ఇన్విజిలేటర్ మృతి

ఆనందపురం, మార్చి 10, ప్రభాతవార్త



ఇంటర్మీడియట్ పరీక్షలకు ఇన్విజిలేటర్గా వెళ్ళిన ఓ ఉపాధ్యాయుడు పరీక్ష హాల్లో గుండెపోటుకు గురై చికిత్స పొందుతూ మృతి చెందారు. వివరాలిలా ఉన్నాయి. భీమిలి మండలం రేఖవాణిపాలెం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయుడుగా పనిచేస్తున్న డి. మాధవరావు (55)ను ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇన్విజిలేటర్గా నియమించారు. ఈ నేపథ్యంలో ఆయన సోమవారం ఉదయం 8గంటలకు పరీక్ష హాలుకు వెళ్లి ఇన్విజిలేటర్గా విధులు నిర్వర్తిస్తున్నారు. అక్కడ ఆయనకు ఒక్కసారిగా గుండెపోటు వచ్చి కింద పడి పోగా వెంటనే సిబ్బంది అంబులెన్స్లో ఆయనను ఎన్నారై ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ ఆయన మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

# కె.జి.బి.వి.విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ చేసిన ఎంపీపీ రాంబాబు

పద్మనాభం, మార్చి 10, ప్రభాతవార్త



పద్మనాభం గ్రామంలో ఉన్న కె.జి.బి.వి. పాఠశాలలో ఉన్న పదివ తరగతి చదువుతున్న విద్యార్థులకు సోమవారం ఎంపీపీ కె.రాంబాబు పరీక్ష సామాగ్రి అందజేసారు. పరీక్ష అట్టలు, కలంలు, కాంపస్ బాక్సులు, స్కేల్లు ఆయన అందజేసారు. అలాగే పదివ తరగతి పరీక్షలలో జిల్లాలలో ప్రథమ స్థానంలో పద్మనాభం మండలాన్ని నిలబెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గ్రేస్లిలిల్లీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# పైడిమాంబ క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతులు అందజేత



ఆరిలోవ, మార్చి 10, ప్రభాతవార్త

స్థానిక పదో వార్డ్ వివేకానంద నగర్ డైరీ ఫారం మైదానంలో జరిగిన శ్రీ పైడిమాంబ క్రికెట్ టోర్నమెంట్ 2025 విన్నర్స్ అండ్ రన్నర్స్ విజేతలకు సోమవారం బహుమతులు అందజేశారు. ముఖ్యఅతిథిగా వార్డు ఇంచార్జ్ మద్దిల రాజశేఖర్ హాజరయ్యారు. ఈ టోర్నమెంట్లో నగరంలో వివిధ ప్రాంతాల నుండి 14 టీంలు పాల్గొన్నారు. అందులో ఈ టోర్నీ విన్నర్స్ గా నిలిచిన భరత్ లెవెన్ కు టోర్నమెంట్ ట్రోఫీతో పాటు చెక్కును రాజశేఖర్ చేతుల మీదుగా అందజేశారు. అలాగే రన్నర్స్ గా నిలిచిన ప్రగతి యూత్ టీం మెంబర్స్కు బహుమతులు అందజేశారు.



ఉపమాక వెంకటేశ్వర స్వామి వార్షిక కల్యాణోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం హెటిరో కంపెనీ ప్రతినిధులు సుబ్బారెడ్డి, ఎం.ఎస్.ఎన్.రెడ్డి, కుల్లయ్య రెడ్డి, రాజారెడ్డి నాతోపాటు ప్రతినిధులు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీనివాసునికి పట్టు వస్త్రాలు సమర్పించారు దృశ్యం. (నక్కపల్లి, ప్రభాతవార్త)

# మీరే మా బలం.. మా శక్తి.!

## భవిష్యత్తులో పార్టీ కోసం కష్టపడదాం: రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్

నక్కపల్లి,మార్చి 10,ప్రభాతవార్త:



ఈనాడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వంలో జనసేన పార్టీ ముందుకు అడుగులేస్తుందంటే దానికి జన సైనికులు, వీర మహిళలే కారణమని, వారే మా శక్తి ..మా బలమని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. మండలంలోని గుడిచర్ల వద్ద సోమవారం రాత్రి జనసేన పార్టీ రాష్ట్రంలో ఉన్న శాసనసభ్యులు పార్టీ ముఖ్యులతో పాయకరావుపేట నియోజకవర్గం కేంద్రంగా కన్వీనర్ గెద్దం బుజ్జి నాయకత్వంలో ఏర్పాటు చేసిన జనసేన పార్టీ ఆత్మీయ కార్యక్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి నాదెండ్ల మనోహర్ తో పాటు శాసనసభ్యులను పార్టీ ముఖ్య నాయకులను గెద్దం బుజ్జి నాయకత్వంలో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జరిగిన



సభలో నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ పాయకరావుపేట నియోజకవర్గంలో ఊహించిన విధంగా సుమారు 15000 పార్టీ సభ్యత్వం చేయడం గొప్ప విశేషమని అన్నారు. ఈ ప్రాంతపు ప్రజలు వారి సమస్యల కోసం గెద్దంబుజ్జి లాంటి నాయకుడు పనిచేయడం అటు పార్టీకి ఈ ప్రాంతానికి ఎంతో శ్రేయస్కరమని అన్నారు. పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కావలి నుంచి మత్స్యకార భరోసా పాదయాత్ర ఆనాడు చేసినప్పుడు పాయకరావుపేట నుండి భీమిలి వరకు భవిష్యత్తులో చేయాలని బుజ్జి లాంటి వ్యక్తి కోరిన కోరిక మేరకు ఆ పాదయాత్ర భవిష్యత్తులో చేపట్టడం జరుగుతుందని అన్నారు. పవన్ కళ్యాణ్ మంచి నాయకత్వాన్ని కోరుకుంటారని, అందులో బుజ్జి లాంటి వ్యక్తి ఉండడం ఈ ప్రాంతపు కార్యకర్తలకు ఎంతో ధైర్యం అన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గతంలో 300 మందికి జీతాలు ఇచ్చి జనసేన పార్టీ పైన దుష్ప్రచారం చేయడమే తప్ప మరొక పనిలేదని, జేబు సంస్థలగా మార్చారని విమర్శించారు. ఆత్మహత్యలకు పాల్పడిన జనసైనికుల కుటుంబాలకు అండగా పవన్ కళ్యాణ్ నిలబడి ఐదు కోట్ల రూపాయలు విరాళంగా ప్రకటించి రాష్ట్రంలో 1400 మంది కుటుంబాలను ఆర్థికంగా ఆదుకున్నారని అన్నారు. పార్టీ కోసం కష్టపడిన జనసైనికులు వీర మహిళల కోసం పార్టీ ఎప్పుడూ అండగా ఉంటాదని అన్నారు. పార్టీ కోసం కష్టకాలంలో సమిష్టిగా పనిచేసిన ఏ ఒక్కరిని పార్టీ మర్చిపోదని ప్రధానంగా పాయకరావుపేట నియోజకవర్గం లో స్థానిక శాసనసభ్యులతో మాట్లాడి అందరికీ న్యాయం జరిగేటట్లు పనిచేద్దామని, హోం మంత్రి అనిత అనుభవ గలిగిన వ్యక్తిని, ప్రతి విషయాన్ని అర్థం చేసుకుంటారని అన్నారు. ఇదే కాకుండా పవన్ కళ్యాణ్ పాదయాత్ర విషయంలో గానీ, కష్టకాలంలో రాష్ట్రంలో వాలంటీర్ వ్యవస్థను సమిష్టి చేసుకుంటూ అనేకమైన సమస్యల విషయంలో గాని, శివ దత్తు లాంటి వీర సైనికుడు పనిచేయడం గొప్ప విశేషమని, శివ దత్తును అభినందిస్తున్నానని, శివ దత్త లాంటి నిజాయితీ గల వ్యక్తి జనసేన పార్టీలో పనిచేయడం ఎంతో సంతోషదాయకమన్నారు. రానున్న కాలంలో శివ దత్తుకు మంచి భవిష్యత్తు ఉంటాదని అన్నారు. సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేసే కార్యకర్తలు ఉండబట్టే రాష్ట్రంలో ఊహించని మెజారిటీలు సాధించగలిగేమని అన్నారు. పొత్తులు కారణంగా మన ప్రయాణం పద్ధతిగా కొనసాగాలని, ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా మాట్లాడాలని నష్టం కలిగించే విధంగా ఏ ఒక్కరు ప్రయత్నించవద్దని సూచించారు. పాయకరావుపేట నియోజక వర్గానికి మంచి నాయకత్వం ఉందని భవిష్యత్తులో బుజ్జి లాంటి వ్యక్తి గాని శివ దత్త లాంటి జనసైని కుడు గాని ఉన్నంతవరకు పార్టీ ముందుకు నడుస్తుందని అన్నారు. బుజ్జి కోరిక మేరకు రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత ఇంటికి నాదెండ్ల మనోహర్ వెళ్లారు. పాయకరావుపేట నియోజక వర్గం సంబంధించిన పలు విషయాల ఆమెతో మాట్లాడారు. ఈ పార్టీ అపూర్వ కలయిక సమావేశంలో రాష్ట్రంలో ఉన్న జనసేన పార్టీ ఎమ్మెల్యేలు వంశీకృష్ణ యాదవ్, పంచకర్ల రమేష్ బాబు, సుందరపు విజయ్ కుమార్, లతోపాటు మాజీ జిల్లా గ్రంధాల సంస్థ చైర్మన్ తోట నగేష్ ,మండల పార్టీ అధ్యక్షులు వెలగా సుధాకర్, నల్లల రత్నాజీ ,దేవరపు రఘు, దుర్గా, కోటవురట్ల శ్రీను, ఆకేటి గోవిందరావు ,కురం దాసు అప్పలరాజు తో పాటు పలువురు నాయకులు చెందిన కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాదెండ్ల మనోహర్ని సత్కరించిన హోంమంత్రి అనిత

నక్కపల్లి,మార్చి 10,ప్రభాతవార్త:



రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ను ఘనంగా సత్కరించారు. తన ఇంటికి వచ్చిన మంత్రి మనోహర్ ను స్వాగతం పలికారు అనంతరం ఉపమాక వెంకటేశ్వర స్వామి చిత్రపటం అందజేశారు. ఆయనతోపాటు మంత్రిని కలిసిన వారిలో ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్ ,పంతం నానాజీ, నియోజకవర్గ ఇన్చార్జ్ గెద్దం బుజ్జి, పౌరసరఫరాల శాఖ డైరెక్టర్ బోడపాటి శివ దత్తు ఉన్నారు.

# కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దుదాం

## - నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి

విశాఖపట్నం, మార్చి 10, ప్రభాతవార్త

కాలుష్య రహిత నగరంగా విశాఖను తీర్చిదిద్దుటకు ప్రజలందరూ సహకరించాలని, విశాఖ నగరంలో కాలుష్య నియంత్రణకు సహకరిస్తూ ప్రతి ఒక్కరు వారంలో ఒకరోజు వ్యక్తిగత వాహనాలను విడనాడి ప్రజా రవాణాను వినియోగించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి విశాఖ నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆమె తమ క్యాంపు కార్యాలయం నుండి ప్రజా రవాణా వ్యవస్థ అయిన ఏపీఎస్ఆర్టీసీ బస్సులో జివిఎంసి ప్రధాన కార్యాలయానికి చేరుకొని అందరికీ ఆమె స్ఫూర్తినిచ్చారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ నగరంలో కాలుష్యం విపరీతంగా పెరుగుతున్న దృష్ట్యా కాలుష్య నియంత్రణకు ప్రజలు వారంలో ఒకరోజు వ్యక్తిగత వాహనాలను విడనాడి ప్రజా రవాణాలను ఉపయోగించాలని నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. నగరంలో కాలుష్యం విపరీతంగా పెరిగిపోతున్న దృష్ట్యా జీవీఎంసీ ప్రజా రవాణా వ్యవస్థను ఉపయోగించాలనే నిర్ణయం మేరకు జివిఎంసి అధికారులు, ఉద్యోగులు ప్రజా రవాణాలను ఉపయోగిస్తున్నారన్నారు. ఎకో–వైజాగ్ అభివృద్ధి నేపధ్యంలో ఎకో–జీరో పొల్యూషన్ కార్యక్రమాలలో భాగంగా విశాఖ నగర పర్యావరణ పరిరక్షణకు, కాలుష్య నియంత్రణకు జివిఎంసి అనేక అవగాహనా పరమైన కార్యక్రమాలు నిత్యం చేపట్టడం జరుగుతోందన్నారు. నగరంలో కాలుష్య నియంత్రణకు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పరిశ్రమల యాజమాన్యాలు, స్వచ్ఛంద సంస్థలు, నగర ప్రజలు సహకరించి వారంలో ఒక్కరోజు ప్రజా రవాణా వ్యవస్థను లేదా సైకిళ్లను ఉపయోగించడం వలన విశాఖ నగరంలో కాలుష్యాన్ని పూర్తిగా నియంత్రించవచ్చునని అందుకు అందరూ సహకరించాలని నగర మేయర్ విజ్ఞప్తి చేశారు.

# జివిఎంసి ప్రజా సమస్యల పరిష్కార వేదికలో 90 వినతులు

## - నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి



విశాఖపట్నం, మార్చి 10: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (పి జి ఆర్ ఎస్) కు 90 వినతులు వచ్చాయని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి పేర్కొన్నారు. సోమవారం జివిఎంసి ప్రధాన కార్యాలయం లోని పాత సమావేశ మందిరం లో జివిఎంసి అదనపు కమీషనరు డి.వి.రమణమూర్తితో కలసి ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమానికి జివిఎంసికి సంబంధించి 90 అర్జీలు/ఫిర్యాదులు స్వీకరించడం జరిగిందని తెలిపారు. అందులో ముఖ్యంగా 1వ జోన్ కు 03, 2వ జోన్ కు 14, 3వ జోన్ కు 21, 4వ జోన్ కు 6, 5వ జోన్ కు 11, 6వ జోనుకు 17, 8వ జోన్ కు 10, 9వ జోన్ కు 8, జివిఎంసి ప్రధాన కార్యాలయానికి 8 ఫిర్యాదులు అందాయని తెలిపారు. అలాగే జివిఎంసి అడ్మినిస్ట్రేషన్ %డ% అకౌంట్సు విభాగమునకు 01, రెవెన్యూ విభాగమునకు 17, ప్రజారోగ్య విభాగమునకు 06, పట్టణ ప్రణాళిక విభాగమునకు 50, ఇంజినీరింగు విభాగమునకు 11, మొక్కల విభాగమునకు 02, యు.సి.డి విభాగానికి 03 కలిపి మొత్తంగా 90 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. అనంతరం జీవీఎంసీ అదనపు కమిషనరు మాట్లాడుతూ ఈ ఫిర్యాదులకు సంబంధించిన విభాగాధిపతులు ప్రజలు పెట్టుకున్న అర్జీలను/ఫిర్యాదులను ప్రతి రోజు పరిశీలిస్తూ, నిర్ణీత సమయంలో పరిష్కరించాలని, వచ్చిన అర్జీలపై అధికారులు వెంటనే స్పందించి కార్యాచరణ చేపట్టాలని, ప్రతివారం అదే ఫిర్యాదులు తిరిగి ప్రజలు సమర్పించకుండా ఆయా సమస్యలను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని జివిఎంసి అధికారులను అదనపు కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ ఆర్.సోమన్నారాయణ, ప్రధాన ఇంజనీర్ పి.శివ ప్రసాద్ రాజు, ప్రధాన వైద్యాధికారి డాక్టర్ ఇ.ఎస్.వి. నరేష్ కుమార్, చీఫ్ సిటీ ప్లానర్ ఎ.ప్రభాకరరావు, అసిస్టెంట్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ ఆదినారాయణ, డి.సి.ఆర్. ఎస్.శ్రీనివాస్, డిడిహెచ్ ఎం.దామోదర్ రావు, పర్యవేక్షక ఇంజనీర్లు గోవిందరావు, సత్యనారాయణ రాజు, రాజేంద్ర కృష్ణ, సి.పి. మీనా కుమారి, డి.సి.పి. హరిదాసు, కార్య నిర్వాహక ఇంజనీర్ చిరంజీవి, డి.పి.ఒ.లు ఎం.వి.డి. ఫణిరామ్, ఎల్.సురేష్, సి.వి.ఒ. డాక్టర్ ఎన్.కిశోర్, స్పోర్ట్స్ డైరెక్టర్ అప్పలరాజు, బయాలజిస్ట్ సాంబమూర్తి, ఆర్.ఎఫ్.ఒ. హనుమంతరావు, తదితరులు పాల్గొన్నారు.

# ఆనందపురం పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటి ఎన్నిక




ఆనందపురం, మార్చి 10, ప్రభాతవార్త

ఆనందపురం పాస్టర్స్ ఫెలోషిప్ నూతన కమిటి ఎన్నిక సోమవారం ఆనందపురం మండలంలోని ముకుందపురం దున్న అబ్రహం చర్చిలో జరిగింది. ఆనందపురం మండలం ఫెలోషిప్ అధ్యక్షులుగా ప్రభుదాస్, ఉపాధ్యక్షులు శాంతిరాజు, కార్యదర్శి ఆనందరావు, సహాయ కార్యదర్శిగా శ్యాంబాబు, కోశాధికారిగా జాన్ మోజెస్ లను ఎన్నుకున్నారు. ఈ మేరకు వారిని సంఘం లీగల్ సలహాదారు కెపి దేశాయ్ సహాయ సలహాదారు జంగం జోషి, ప్రశాంత్ కుమార్ అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న రోజుల్లో నూతన కమిటీ పేదల కోసం సామాజిక కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు.

# మురళీనగర్ వైశాఖి స్పోర్ట్స్ పార్క్లో స్మారక నాటకోత్సవాలు

మాధవధార, మార్చి 10, ప్రభాతవార్త

మురళి నగర్ వైశాఖి స్పోర్ట్స్ పార్క్ లో మార్చ్ 14,15,16 తేదీలలో సాయంత్రం 6గంటల నుంచి విశాఖపట్నం పోర్ట్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్,కె.వి.మెమోరియల్ ఆర్ట్స్ అసోసియేషన్,వైశాఖి స్పోర్ట్స్ పార్క్ సంయుక్తంగా స్వర్గీయ సనపల సూర్యనారాయణ,అన్నపూర్ణమ్మ స్మారక నాటకోత్సవములను స్వర్గీయ తిరుపతి రాజు 25వ సంస్మరణదినం,ప్రపంచ రంగస్థల దినోత్సవం సందర్భంగా రాష్ట్రస్థాయి ఆహ్వాన నాటకోత్సవములు నిర్వహించనున్నట్లు పోర్ట్ పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు చౌదరి అప్పారావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మార్చ్ 14న సాయంత్రం 6.20 ని.లకు గుంటూరు అభినయ ఆర్ట్స్ వారిచే "ఇంద్రప్రస్థం" నాటిక,7.45 ని.లకు చిలకలూరి పేట మద్దుకూరి ఆర్ట్స్ వారిచే "మా ఇంట్లో మహా భారతం" నాటిక,9 గం.లకు బాపట్ల సాయి ఆర్ట్స్ వారిచే "జనరల్ బోగీలు" నాటిక,15న సాయంత్రం 6.15 కు ఒంగోలు వారిచే పక్కింటి మొగుడు నాటిక, సాయంత్రం 8.30 ని.ఎలకు జాస్మిన్ ఆర్ట్స్ %డ% కల్చరల్ ఈవెంట్స్ వారిచే సంకల్పం" నాటిక,16వ తేది సాయంత్రం 7:30కు శ్రీ సాయి కళానికేతన్ (విశాఖ) వారిచే భక్త ప్రహ్లాద" పౌరాణిక పద్యనాటకం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు, అధికారులు,రాజకీయ సంపాదకులు, కళాకారులూ, స్వచంద సంఘాల నేతలు పాల్గొన్ననున్నట్లు చౌదరి అప్పారావు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆహ్వానితులే అన్నారు.

# ప్రణాళికాయుతంగా పట్టణాల అభివృద్ధి జరగాలి

## గీతం సదస్సులో వైస్ ఛాన్సలర్ డా.ఎరోల్ డిసౌజా

విశాఖపట్నం,మార్చి 10, ప్రభాతవార్త




ప్రపంచ వ్యాప్తంగా ప్రజలు పట్టణాలకు వలస రావడంతో పట్టణ జనాభా క్రమంగా పెరుగుతోందని 2060 నాటికి భారతదేశంలో సహితం 70 శాతం ప్రజలు పట్టణాలలో నివశించే పరిస్థితి ఏర్పడబోతోందని ఈ కారణంగా ఇప్పటి నుంచే ప్రణాళికాయుతంగా పట్టణాల అభివృద్ధి జరగాలని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎరోల్ డిసౌజా పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఆధ్వర్యంలో సోమవారం తేది:10%-03-2025న నిర్వహించిన "కంపాసినేట్ సిటీస్" సదస్సును ఆయన ముఖ్యఅతిధిగా హాజరై ప్రారంభించారు. దేశంలో పట్టణ జనాభా పెరుగుతున్నప్పటికి ఆర్థిక వనరులు సరిపడా లేకపోవడంతో సరైన సదుపాయాలు లేకుండానే పట్టణాలు విస్తరిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. పట్టణాలు వ్యాపార కేంద్రాలుగా ఆర్థిక ప్రగతిలో కీలక పాత్ర పోషించనున్నాయని అయితే అక్కడి ప్రజల ఆరోగ్యం, రవాణా, విద్యా సదుపాయాల పై ప్రభుత్వాలు దృష్టి సారించాలన్నారు. గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ డీన్ డాక్టర్ విభూతి సచ్చదేవ్, విశాఖపట్నం సిటిజన్స్ ఫోరం అధ్యక్షుడు సోహన్ హట్టంగడి తమ ప్రసంగాలలో విశాఖ వంటి పట్టణాలను అభివృద్ధి చేసే క్రమంలో పర్యావరణ అంశాలు, ప్రాచీన వారసత్వ కట్టడాలను దృష్టిలో ఉంచుకోవాలన్నారు. భారత ప్రభుత్వ పర్యావరణ, అటవి మంత్రిత్వ శాఖ అనుబంధ విభాగం సెంటర్ ఫర్ ఎన్విరాన్మెంటల్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్ డైరక్టర్ సుజీత్కుమార్ డోంగ్రే తన ప్రసంగంలో తీర ప్రాంత పరిరక్షణ అంశాల ప్రాధాన్యతను వివరించారు. ప్రముఖ ఆర్కిటెక్ట్ వి.రబీంద్ర మాట్లాడుతూ పట్టణ అభివృద్ధిలో హెరిటేజ్ మేనేజ్మెంట్ ప్రణాళిక అంతర్భాగంగా ఉండాలని సూచించారు. ఇన్క్యూబిస్ వ్యవస్థాపకుడు అమిత్ కృష్ణగులాటి విశాఖలోని ప్రాచీన వారసత్వ కట్టడాలను పరిరక్షించుకునే పద్ధతులను వివరించారు. ఆంధ్రప్రదేశ్ క్రాఫ్ట్ కౌన్సిల్ కార్యదర్శి డాక్టర్ రేణుకా రాణి, ధాన్ ఫౌండేషన్ పర్యావరణ ఇంజనీర్ ఎస్.లోకేష్, పూర్ణమిదమ్ సంస్థ వ్యవస్థాపకురాలు కావ్యా పూర్ణిమా, ప్రముఖ ఆర్కిటెక్ట్ హర్షగోయల్ తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# సిఎం చంద్రబాబు చెప్పింది సూపర్ సిక్స్ పథకాలు కాదు..సూపర్ సిక్స్ మోసాలు

## -డిప్యూటీ రీజినల్ కో-ఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

గాజువాక, మార్చి 10, ప్రభాతవార్త



ఏపీ సిఎం చంద్రబాబు ఎన్నకల్లో చెప్పింది సూపర్ సిక్స్ పథకాలు కాదు...సూపర్ సిక్స్ మోసాలు అని వైకాపా డిప్యూటీ రీజి నల్ కోఆర్డినేటర్, గాజువాక మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి విమర్శలు బాణాలు సందించారు. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల దేవన్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం బీసీ రోడ్డు టిఎన్ఆర్ ఫంక్షన్ హాల్ "యువత పోరు" పోస్టరు ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగావైకాపా డిప్యూటీ రీజినల్ కోఆర్డినేటర్, మాజీ ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను నేరవేర్చడంలో కూటమి ప్రభుత్వం పూర్తి గా విఫలం అయ్యిందని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఎన్నికలు ముందు సూపర్ సిక్స్ పథకాలు అంటూ ప్రజలను నమ్మించి, ఇప్పుడు సూపర్ సిక్స్ మోసాలకు తెగబడ్డారని విమర్శించారు. అమ్మవడికి బదులు తల్లికి వందనం ఇస్తామన్నారు. యువతీ యువకులకు ఉపాధి నిరుద్యోగ భృతి అన్నారు. ఎంత మంది పిల్లలు వుంటే అందరికి 15 వేలు ఇస్తామన్నారు. ఇంజినీరింగ్ విద్యార్థులకు ఫీజ్ రియింబ ర్సిమెంట్ చెల్లించలేదని అన్నారు. మహిళలకు ఫ్రీ ఆర్టీసీ ప్రయాణం అన్నారు. మూడు సిలెండరులు ఫ్రీ అని ప్రకటించారు. ఎవరికీ ఇచ్చారని ప్రశ్నించారు. పైన చెప్పినవి ఏవి అమలుచేయకుండా రాష్ట్ర ప్రజలను మోసం చేసాడని విమర్శించారు. మార్చ్ 12న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద యువతతో నిరసన గళం కార్యక్రమాన్ని నిర్వహించి కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎందగాడా టామని అన్నారు. హామీలను నెరవేర్చనందుకు ప్రజల తరుపున నిరసన గళం విప్పి ప్రభుత్వాన్ని నిలదీయనున్నాం అని అన్నారు. గాజువాక వైకాపా ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి, నాయకులు ధర్మాల శ్రీను, పరదేశీ, నాగేంద్ర, గోవింద, రమణ, పూర్ణ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప సంఘసంస్కర్త సావిత్రి బాయి పూలే

గాజువాక, మార్చి 10, ప్రభాతవార్త



సావిత్రి బాయి పూలే బాల్య వివాహాలకు, సతీ సహగమనానికి, అంటరానితనానికి, మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా పోరాడారని, స్త్రీ విద్యకు, వితంతు పునర్వివాహాలకు అనుకూలంగా ఉద్యమించారని, ఆమె మహిళలందరికీ స్ఫూర్తిదాయకం అని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. మల్కాపురం సెయింట్ ఆన్స్ కళాశాలలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన సావిత్రి బాయి పూలే వర్ధంతి సమావేశంలో ఆమె ముఖ్యఅతిథిగా ప్రసంగిస్తూ–సావిత్రిబాయి పూలే భారత దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిని అని అన్నారు. జ్యోతిబా పూలేతో కలిసి 18 స్కూళ్లను స్థాపించి స్త్రీ విద్యకు ఎంతో కృషి చేశారని అన్నారు. జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై.అనసూయా దేవి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే గొప్ప సంఘసంస్కర్త అని, ప్లేగు వ్యాధితో బాధపడుతున్న భారత ప్రజలకు సేవ చేసి చివరకు ఆ ప్లేగు వ్యాధితోనే ఆమె మరణించారని అన్నారు. ఆమె పేరును పూనే విశ్వవిద్యాలయానికి పెట్టడం హర్షించదగ్గ విషయం అని అన్నారు. సమావేశంలో జాతీయ సేవా పథకం కార్యకర్తలు, అధ్యాపకులు పాల్గొన్నారు. అనంతరం జ్యోతిబాపూలే జీవిత చరిత్రపై, ఆమె సేవలపై క్విజ్ పోటీని నిర్వహించారు. సమావేశాన్ని నిర్వహించిన వారిని, విద్యార్థినులను ప్రిన్సిపాల్ డాక్టర్ సిస్టర్ ప్రేమ కుమారి అభినందించారు.

# కె.జి.బి.వి.విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ చేసిన ఎంపీపీ రాంబాబు

పద్మనాభం, మార్చి 10, ప్రభాతవార్త

పద్మనాభం గ్రామంలో ఉన్న కె.జి.బి.వి.పాఠశాలలో ఉన్న పదివ తరగతి చదువుతున్న విద్యార్థులకు సోమవారం ఎంపీపీ కె.రాంబాబు పరీక్ష సామాగ్రి అందజేసారు. పరీక్ష అట్టలు, కలంలు,కాంపస్ బాక్సులు, స్కేల్లు ఆయన అందజేసారు. అలాగే పదివ తరగతి పరీక్షలలో జిల్లాలలో ప్రథమ స్థానంలో పద్మనాభం మండలాన్ని నిలబెట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ గ్రేస్లిలిల్లీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## పదోతరగతి విద్యార్థులకు ఉచితంగా స్టేషనరీ



కొయ్యూరు మార్చి10 ప్రభాతవార్త

శ్రీ శ్రీ నూకంబిక ఆటో యూనియన్ ఓనర్, డ్రైవర్ ల యొక్క పదోతరగతి చదివే 20మంది పిల్లలకు సురేష్ పట్నాయక్ ఆర్థిక సహాయంతో ఉచితంగా స్టేషనరీ అందజేశారు. సోమవారం నర్సీపట్నం నూకాంబిక ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ప్రెసిడెంట్ అంకంరెడ్డి శ్రీను, వైస్ ప్రెసిడెంట్ సురేష్ పట్నాయక్ క్యాషియర్ నాయుడు, సెక్రెటరీ నూకరాజు, గౌరవ అధ్యక్షులు సత్తిబాబు. సభ్యులు, సుబ్బారావు, అప్పారావు,రాజేష్ పలువురు డ్రైవర్ సోదరులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా జంగమయ్య జాతర

దుంబ్రిగుడ, రూరల్, మార్చి 10ప్రభాత వార్త :





మండలంలోని గుంటసీమ పంచాయతీ కేంద్రంలో శ్రీశ్రీశ్రీ జంగమయ్య జాతర వేడుకలను ఆ పంచాయతీ సర్పంచ్ గుమ్మ నాగేశ్వరరావు ఆధ్వర్యంలో జంగమయ్య జాతరను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు జంగమయ్య దేవతకు సర్పంచ్ ఆధ్వర్యంలో కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు దింసా నుత్యాలను వేస్తూ, ఎంతో ఘనంగా నిర్వహించారు. ఒడియా నాటిక, ప్రదర్శనలు నిర్వహించారు. దీంతో జాతరను వంగ రంగ రంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బాగా సింహాచలం, అశోక్ కుమార్, సభ్యులు తిరుపతిరావు, ప్రేమనందం, కొండలరావు, లక్ష్మీధర్, గాసి, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## మర్రిపాలెం మహిళా డిగ్రీ కళాశాలలో వర్క్ షాప్



కొయ్యూరు మార్చి10 ప్రభాతవార్త

మండలంలోని మర్రిపాలెం ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో సోమవారం భౌతిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 'రోల్ ఆఫ్ ఫిజిక్స్ ఇన్ డెవలప్మెంట్ ఆఫ్ మెడికల్ ఇన్స్ట్రుమెంటేషన్' అనే అంశంపై వర్క్ షాపు నిర్వహించారు. ఈ వర్క్ షాప్ కు రిసోర్స్ పర్సన్ గా ప్రభుత్వ డిగ్రీ కళాశాల తుని భౌతిక శాస్త్ర లెక్చరర్ డా. ద్వారంపూడి లక్ష్మి, నర్సీపట్నం ప్రభుత్వ డిగ్రీ కళాశాల లెక్చరర్స్ ఎన్ ఎస్ కృష్ణ, బి త్రినాధ్ హాజరయ్యారు. ఈ వర్క్ షాపుకి కళాశాల ప్రిన్సిపాల్ డా. కర్రి సుధా అధ్యక్ష ఉపన్యాసం చేస్తూ భౌతిక శాస్త్ర ప్రాథమిక నియమాలు మెడికల్ క్షేత్రంలో కీలకమైన పాత్ర పోషిస్తున్నాయన్నారు. డా.లక్ష్మి మాట్లాడుతూ– వైద్యరంగంలో ఉపయోగించే పరికరాల వెనుక ఇమిడి ఉన్న భౌతిక శాస్త్ర సూత్రాలను సోదాహరణంగా వివరించారు. భౌతికశాస్త్ర లెక్చరర్ కృష్ణ మాట్లాడుతూ– క్యాన్సర్ వ్యాధిని నయం చేయడంలో ఫిజిక్స్ యొక్క పాత్రను వివరించారు. త్రినాధ్ మాట్లాడుతూ– వైద్యరంగంలో అతి ధ్వనులు, ఎక్స్ కిరణాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో భౌతిక శాస్త్ర లెక్చరర్స్ డా. శ్రీమన్నారాయణ, డా. డి సి హెచ్ రాజబాబు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. వికేటి మహాలక్ష్మి, గణిత శాస్త్ర లెక్చరర్ మంగమ్మ, జంతు శాస్త్ర లెక్చరర్ డా. కృష్ణ, బోటనీ లెక్చరర్ కుమారి, కెమిస్ట్రీ లెక్చరర్ శ్రీవిద్య, హిందీ లెక్చరర్ సౌమ్యత్రి, ఫిజికల్ ఎడ్యుకేషన్ లెక్చరర్ ఎల్. రమణమ్మ, కామర్స్ లెక్చరర్ శేఖర్, హిస్టరీ లెక్చరర్ భువనేశ్వరి, ఎకనామిక్స్ లెక్చరర్ డా.శ్రీనివాస్, విద్యార్థులు శోధన, లావణ్య జగదీశ్వరి పాల్గొన్నారు.

## పదవ తరగతి సామాగ్రి పంపిణీ

దుంబ్రిగుడ, రూరల్, మార్చి 10ప్రభాత వార్త :



మండలంలోని కించమండ గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల బాలురు, దుంబ్రిగూడ పాఠశాలల్లో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని,విద్యార్థులకు ఆల్ ద బెస్ట్ చెప్తే పబ్లిక్ పరీక్షల్లో పాసై మంచి స్థాయికి చేరుకోల్ల నాయన కోరారు.

### చీఫ్ ఇంజనీర్ వాసుదేవరావు ఆధ్వర్యంలో భద్రతా వారోత్సవాలు



మోతుగూడెం ప్రభాతవార్త మార్చి:10

ఏపి.జెన్ కో సీలేరు కాంప్లెక్స్ పొల్లూరు పవర్ జలవిద్యుత్ ప్రాజెక్ట్ నందు సీలేరు కాంప్లెక్స్ ల చీఫ్ ఇంజనీర్ యం. వాసుదేవరావు ఆధ్వర్యంలో సోమవారం నాడు 54 వ జాతియ భద్రతా వారోత్సవాల కార్యక్రమాన్నీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొల్లూరు పవర్ హౌస్ ఆవరణలొ కార్మికులు సహుద్యోగులతో సమావేశమయ్యారు. ఆయన మాట్లాడుతు పర్యావరణం పట్ల సామజిక పరిపాలన శ్రేష్టత కొరకు భద్రతా నాయకత్వం పై దృష్టి పెదుతు ప్రతి ఒక్కరు విదినిర్వహణ చేసేలా నడుచుకొవాలన్నారు. వికాసిత్ భారత్ కోసం భద్రత మరియు క్షేమం కిలకమని విదినిర్వహణలో మనం ఏ విధంగా భద్రతలు తీసుకోవాలొ తెలియచేసారు.మార్చి 4 వ తేది నుండి 10 తారికు వరకు నిర్వహించిన భద్రత వారొత్సవాలను మన సిలెరు డొంకరాయి పొల్లూరు ప్రాజేక్టులలొ నిర్వహించుకొనటం మనందరి భాద్యతగా గర్విద్దామన్నారు. అందరితొ ప్రతిజ్ఞ చేయించారు. ఓ&యం (ఎస్ .ఇ) చిన్న కామేశ్వరరావు (సివిల్ ఈఇ) వరప్రసాద్ (యం.ఆర్ టి ఎడిఈ)లక్ష్మణరావు కాంట్రాక్ట్ కార్మికులు జెన్ కొ ఓ అండ్ యం స్టాప్ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసుల ఆధ్వర్యంలో గుడ్‌టచ్ బెడ్ టచ్

అరకులోయ, మార్చి 11, ప్రభాత వార్త :-



అరకులోయ ప్రభుత్వ సోమవారం అరకు సీఐ ఎల్ హిమగిరి గుడ్ టచ్ బెడ్ టచ్ అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రతి ఒక్క ఆడ పిల్లలు గుడ్ టచ్, బెడ్ టచ్ అనే దానిమీద అవగాహన కలిగి ఉండాలన్నారు. గుడ్ టచ్ అంటే ఏమిటి, బెడ్ టచ్ అంటే ఏమిటి అనే విషయాలు పిల్లలకు వివరించారు. అలాగే పిల్లలందరూ మత్తు పానీయాలకు దూరంగా ఉండాలని మరియు ఆన్లైన్ మోసాలకు పాల్పడవద్దని, చక్కగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని, అలాగే 10 వ తరగతి చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులు చక్కగా పరీక్షలు వ్రాసి, మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. అనంతరం పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించి, పదివేల రూపాయలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాంగుల.మోహన్ రావు కు అందజేసారు. ఇదిలా ఉండగా సిఐ ని పాఠశాల సిబ్బంది ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అరకు పోలీస్ స్టేషన్ ట్రెనింగ్ మహిళా ఎస్సైలు శకుంతల, మరియు భావ్య, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

### రాయచోట శ్రీ వీరభద్ర స్వామి వారి ఉత్సవంలో హిందువులపై దాడిని,

### అక్రమ కేసులను వ్యతి రెక్కిస్తున్నాం : విశ్వహిందూ పరిషత్



పాడేరు,మార్చ్10,ప్రభాతవార్త:

అల్లూరి జిల్లా పాడేరు మండల లో గల శ్రీ కనక దుర్గ ఆలయం నుండి ర్యాలీగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు రాయ చోటి శ్రీ వీర భాద్ర స్వామి వారి ఉత్సాహంలో హిందువులపై దాడిని, అక్రమ కేసులను వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం రాష్ట్ర విశ్వహిందూ పరిషత్ పిలుపు మేరకు వి విహెచ్పీ జిల్లా అధ్యక్షులు కూడా రామకృష్ణ పరమహంస ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ చేసి జిల్లా కలెక్టర్ కలిసి దాడి పలుభాడా ముస్లిలను, అక్రమ కేసులు భానాయంచిన రాయచోటి ఎస్ ఐ ను విధులు నుండి తొలిగించాలని వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి విశ్వహిందూ నాయకులు, కార్యకర్తలు కురుసా ఉమామహేశ్వరరావు, మఠం శాంతకుమారి, మినుముల గోపాల్ పాత్రుడు, సల్లా రామకృష్ణ, కుదుముల బాబురావు మరియు హిందువులు భక్తులు పాలొగొన్నారు.

## జనసేన పార్టీ బలోపేతానికి ఐక్యంగా పనిచేయండి..

### చలో పిఠాపురం పోస్టర్లు ఆవిష్కరణ





రాజవొమ్మంగి, మార్చి 10, ప్రభాత వార్త

జనసేన పార్టీ బలోపేతానికి యువతరంతో కలిసి ఐక్యంగా పనిచేయాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ పిలుపు నిచ్చారు. సోమవారం రాజవొమ్మంగి మండలం జడ్డంగి శ్రీశ్రీశ్రీ భ్రమరాంభికా మల్లిఖార్జున స్వామి ఆలయ పరిసర ప్రాంతంతో జనసేన పార్టీ మండలస్థాయి సమావేశం మండల పార్టీ అధ్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా కూటమి సభలు, అధికారిక సమావేశాల్లో జనసేన వారికి కనీస గుర్తింపు లేదని పల్ల వెంకట అప్పారావు, పోకల మల్లికాసులు ఆవేదనను వ్యక్తం చేశారు. జి. కొత్తపల్లి రహదారి, కిర్రాబు అనకట్ట, అప్పలరాజుపేట రిజర్వాయర్ సమస్యలు, రహదారులు, త్రాగునీరు, సాగునీరు, పలు సమస్యలను రాష్ట్ర దృష్టికి తెచ్చారు. ఈసందర్భంగా పార్టీ పరిశీలకులు ప్రసంగి ఆదినారాయణ మాట్లాడుతూ మారుముల గ్రామాలు అభివృద్ధి చెందాల్సి ఉందన్నారు. పార్టీ బలోపేతం చేస్తూ ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ ను చూడటమే అందరి లక్ష్యమన్నారు. ఒక పంచాయితీకి ఇద్దరు వంతున కమిటీలను వేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర మాట్లాడుతూ గిరిజన ప్రాంతంలో క్రీడలు ప్రోత్సాహం అవసరం ఉందన్నారు. నిరుద్యోగ సమస్య పరిస్కారానికి అటవీ ఉత్పత్తులు ద్వారా పరిశ్రమలు ఏర్పాటుపై పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకొని వెళ్తామన్నారు. జనసైనికులు గ్రామసభలు పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. జన సైనికులు కలిసి పనిచేయాలని కాకి స్వామి, కుర్ల రాజశేఖర్ రెడ్డి కోరారు ఈనెల 14 తేదీన పిఠాపురంలో నిర్వహించే జనసేన పార్టీ ఆవిర్భావ విజయోత్సవ సభ పోస్టర్లను ఆవిష్కరించారు. చలో పిఠాపురం.. చలో రాజవొమ్మంగి అంటూ నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో బొలిశెట్టీ సత్యనారాయణ (రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ), ప్రసంగి ఆదినారాయణ(అబ్జర్వర్ ), కుర్ల రాజశేఖరరెడ్డి (పాయింట్ ఆఫ్ కాంటాక్ట్),, కాకి స్వామి (లీగల్ సెల్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు), బొదిరెడ్డి త్రిమూర్తులు (మండల అధ్యక్షులు), జనసేన నాయకులు గుర్రం సాయి , పల్లా వెంకట సత్య అప్పారావు. (మండల ప్రధాన కార్యదర్శి) కొచ్చా లోకేష్ (యువజన అధ్యక్షులు), బొదిరెడ్డి రాజు (జనసేన నాయకులు), పాతర సీతామహాలక్ష్మి (జనసేన వీర మహిళ), పోకల మల్లికాసులు గోకురుబోయిన అరుణ, మండలంలో అన్ని ప్రాంతాలు నుండి బారీ ఎత్తున జనసైనికులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో ఒకేసారి గ్రామసభలు నిర్వహించిన

## ఘనత పవన్ కళ్యాణ్ దే...

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి. సత్యనారాయణ

రాజవొమ్మంగి, మార్చి 10, ప్రభాత వార్త





రాష్ట్రంలో 13, 326 పంచాయితీల్లో ఒకేసారి గ్రామసభలు నిర్వహించిన ఘనత రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు దక్కుతుందని జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొలిశెట్టి సత్యనారాయణ అన్నారు. సోమవారం జడ్డంగి గ్రామ శ్రీశ్రీశ్రీ భ్రమరాంభికా మల్లిఖార్జునస్వామి ఆలయ ప్రాం గణంలో మండలస్థాయి జనసేన పార్టీ సమావేశం మండల అధ్యక్షులు బొదిరెడ్డి త్రిమూర్తులు అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ప్రజలు గుండెల్లో ఉన్నారని అన్నారు. గిరిజన ప్రాంతంలో 11 మండలాల్లో నిర్వహించిన జనసేన పార్టీ సమావేశాల్లో త్రాగునీరు, సాగునీరు, త్రాగునీరు, వైద్యం, నిరుద్యోగం వంటి సమస్యలను జనసైనికులు తెలిపారన్నారు. ఈనెల 14 తేదీన జనసేన పార్టీ 12 వ ఆవిర్భావ సభను పిఠాపురంలో నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. పోస్టర్లు ఆవిష్కరణను చేశారు. ఈకార్యక్రమంలో బొలిశెట్టీ సత్యనారాయణ (రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ), ప్రసంగి ఆదినారాయణ(అబ్జర్వర్ ), , కుర్ల రాజశేఖరరెడ్డి (పాయింట్ ఆఫ్ కాంటాక్ట్),, కాకి స్వామి (లీగల్ సెల్ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు), బొదిరెడ్డి త్రిమూర్తులు (మండల అధ్యక్షులు), జనసేన నాయకులు గుర్రం సాయి , పల్లా వెంకట సత్య అప్పారావు. (మండల ప్రధాన కార్యదర్శి) కొచ్చా లోకేష్ (యువజన అధ్యక్షులు), బొదిరెడ్డి రాజు (జనసేన నాయకులు), పాతర సీతామహాలక్ష్మి (జనసేన వీర మహిళ), పోకల మల్లికాసులు గోకురుబోయిన అరుణ, మండలంలో అన్ని ప్రాంతాలు నుండి బారీ ఎత్తున జనసైనికులు పాల్గొన్నారు.

## ఇంటర్ పరీక్షలకు 248 మంది హాజరు



రాజవొమ్మంగి, మార్చి 10, ప్రభాత వార్త

సోమవారం రాజవొమ్మంగి గిరిజన సంక్షేమ గురుకుల బాలికల కళాశాల ఇంటర్ పరీక్ష కేంద్రంలో జరిగిన ఇంటర్ రెండో సంవత్సర లెక్కలు, జుయాలజీ, హిస్టరీ పరీక్షలకు 248 మంది హాజరయ్యారని చీఫ్ సూపరిండెంట్ సంతోషి కుమారి తెలిపారు. 253 మందికి 248 మంది విద్యార్థులు హాజరు అయ్యారని, ఐదుగురు గైర్హాజరయ్యారని సంతోషికుమారి తెలిపారు. పరీక్ష కేంద్రాన్ని ప్రత్యేక స్కాడ్ తనిఖీలు పరీక్షలు ప్రశాంతంగా జరిగాయని ప్రిన్సిపాల్ సుబ్రమణ్యం అన్నారు

## మొక్కుబడిగానే సర్వసభ్య సమావేశాలు..!

### ఆదివాసి జేఏసి సమావేశంలో నేతల ఆగ్రహం



కొయ్యూరు, మార్చి10, ప్రభాతవార్త

ఏళ్ల తరబడి ఆదివాసి గిరిజనులు, గిరిజన ప్రాంతాలు సమస్యలు పరిష్కారానికి నోచుకోక శతమతమవుతున్నారని, అయినా పాలకులు మాత్రం అధికారులకు వత్తాసు పలుకుతూ, గిరిజనులను పట్టించుకోవడంలేదని ఆదివాసి జేఏసీ నేతలు ధ్వజమెత్తారు. సోమవారం మండలంలోని రాజేంద్రపాలెం గిరిజన భవన్ వద్ద ఆదివాసి జే ఏ సి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కమిటీ సభ్యులు ఎస్. అశోక్ లాల్, పాడి లోవరాజు మాట్లాడుతూ– మండలంలో అనేక సమస్యల వలయంలో చిక్కుకున్న ఆదివాసీలు కనీస ఆరోగ్యభద్రతకు నోచుకో లేకపోతున్నారన్నారు.మండల పరిషత్తుకు కూతవేటు దూరంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మూడు సంవత్సరాలుగా వైద్యులు సక్రమంగా లేకపోయినప్పటికీ ప్రజాప్రతినిధులు నోరెత్తడం లేదన్నారు. అధికారుల స్థానికంగా నివాసం ఉండక గిరిజనులు ఎన్నో ఇబ్బంది పడుతున్నారని, అయితే నివాసం ఉందని అధికారులకే ప్రజా ప్రతినిధులు వత్తాసు పలుకుతున్నారని ఆరోపించారు. మండలంలోని బూదరాళ్ళ,మఠం భీమవరం,యూ.చీడిపాలెం పంచాయితీలకు తాగునీరు లేని పరిస్థితి ఉందన్నారు. అనేక గ్రామాల్లో స్కూళ్లకు భవనాలు లేవని, రైతులకు సాగునీరు అందే పరిస్థితి లేదని విచారణ వ్యక్తం చేశారు. అటవీ ఉత్పత్తులను గిరిజన సహకార సంస్థ కొనుగోలు చేయడం లేదన్నారు. విపత్తులు సంభవించి రైతులు నష్టపోయినప్పటికీ నేటికీ పరిహారం అందలేదన్నారు. దళారులబారిన పడ్డ జీడిమామిడి రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. కొంతమంది పనులు లేక వలసలు పోతున్నారన్నారు. అనేక సమస్యలపై మండల సర్వసభ్య సమావేశంలో ప్రస్తావించవలసిన ప్రజా ప్రతినిధులు, పరిష్కార మార్గంగా అడుగులు వేయాల్సిన అధికారులు మొక్కుబడిగా సర్వసభ్య సమావేశాలను ముగిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆదివాసి జేఏసినేతలు కాకర చిన్నారావు,ఉల్లి సూరిబాబు, కొర్రు బాబూరావు, కాకర స్వామినాయుడు పాల్గొన్నారు.




## కారులో ఆకస్మాత్తుగా మంటలు



రాజవొమ్మంగి, మార్చి 10, ప్రభాత వార్త

రాజవొమ్మంగి పెట్రోల్ బంకు ఎదురుగా సోమవారం సాయంత్రం మంటలు రావడంతో స్థానికులు పెట్రోల్ బంకు లో కార్బన్ డై యాక్సిడ్ మంటలను స్థానికులు అర్పి వేయడంతో ప్రమాదం తప్పింది.. లాగరాయి నుండి రాజవొమ్మంగి సమీపానికి వచ్చేసరికి మంటలు రావడంతో కారులో ఉన్న ఇరువురు గమనించి దిగటం ప్రమాదం తప్పింది. కారు లాగరాయి గ్రామవాసులదని సమాచారం.

### మహిళా ఆర్థిక స్వావలంభనే దిశగా చంద్రన్న అడుగులు,

### మహిళల చేత అరకు

### కాఫీ ఔట్లెట్ల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం కృషి

**మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారీ శ్రావణ్ కుమార్:**

పాడేరు,మార్చ్10,ప్రభాతవార్త



మహిళా ఆర్థిక స్వావలంభనే దిశగా చంద్రన్న అడుగులు, మహిళల చేత అరకు కాఫీ ఔట్లెట్ల ఏర్పాటుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని సంస్థ చైర్మన్ కిడారీ శ్రావణ్ కుమార్ పేర్కొన్నారు. అల్లూరి జిల్లా కేంద్రం లో కిడారి క్యాంపు కార్యాలయం లో విలేకర్ల సమావేశం లో మాజీ మంత్రి అరకు పార్లమెంట్ అధ్యక్షులు రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ మహిళలని ఆర్థికంగా వృద్ధిలోకి తెచ్చేందుకు... వారి కాళ్లపై వారు నిలబడేలా డ్వాక్రా సంఘాలను సీఎం చంద్రబాబు ఏర్పాటు చేసి వారిలో మానసిక స్థైర్యాన్ని పెంపొందించారు. మహిళలకు అత్యధిక గౌరవం ఇచ్చే పార్టీ తెలుగుదేశం అని... తొలి తెలుగు మహిళా స్పీకర్ అభ్యర్థిత్వాన్ని ఎంపిక చేసిన ఘనత టిడిపికే దక్కింది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళల కోసం అనేక పథకాలను రూపొందించింది. మహిళా సంక్షేమం, సాధికారత, భద్రత కోసం వివిధ సంస్థలతో అవగాహన ఒప్పందాలు కుదుర్చుకొని అనేక పథకాలు, కార్యక్రమాలను ప్రారంభించింది.లక్ష మంది మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తయారు చేయడమే లక్ష్యంగా సెర్ప్, మెప్మా, ఎంఎస్ఎంఈ రంగాలలో మహిళల కోసం ప్రత్యేకంగా ప్రభుత్వం దృష్టి పెట్టింది. ఇందుకు సంబంధించి ప్రకటనను సీఎం చంద్రబాబు విడుదల చేశారు. మెప్మాలో 30 వేల మంది, ర్యాపిడ్ లో 10 వేల మంది మహిళలు, స్వయం ఉపాధి పథకాల్లో 4 వేలు, కేంద్ర ప్రాయోజిత పథకాల్లో 4 వేలు, టూరిజం సంబంధిత రంగాల్లో 4 వేలు, తృప్తి హోటళ్లలో 4 వేలు, స్మార్ట్ స్ట్రీట్స్ వెండింగ్ జోన్‌లలో 2 వేల మంది, టిడ్కో లైవ్లీహుడ్ సెంటర్‌లో మరో 2 వేల మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. వ్యవసాయ ఆధారిత, తయారీ యూనిట్లు, సేవా రంగం, వ్యాపారాల్లో మహిళలకు జీవనోపాధి కల్పించేందుకు ప్రభుత్వం రోడ్ మ్యాప్ ను సిద్ధం చేసింది. 2025–26 సంవత్సరానికి ఎంఎస్ఎంఈ రంగంలో 10 వేల మందికి జీవనోపాధి కల్పించేందుకు కార్యాచరణను ప్రభుత్వం విడుదల చేసింది. లబ్దిదారులకు రూ.లక్ష మంజూరు కోసం చెక్కులు అందించారు. ఉత్పాదక రుణ పథకం కింద 1,826.43 కోట్లు, లక్షా 43 వేల మంది గ్రామీణ మహిళలకు బ్యాంకు లింకేజీ ద్వారా స్త్రీ నిధి కింద 1,000 కోట్లు అందించారు.ర్యాపిడోతో ఒప్పందం 3 నెలల పాటు ఆన్‌బోర్డింగ్ ఛార్జీలు, నెలవారీ ఛార్జీలను మాఫీ చేస్తుంది. దీని ద్వారా ర్యాపిడోపై మహిళలు రూ. 30 వేలు. ఇందుకోసం రాష్ట్రవ్యాప్తంగా మహిళా రైడర్లకు ప్రభుత్వం 1,000 ఎలక్ట్రిక్ వాహనాలను అందించింది. ఇందులో 760 ఇ–బైక్, 240 ఇ–ఆటోలు ఉన్నాయి. ప్రకృతి అరకు కాఫీతో ఒప్పందం కుదిరింది. ప్రపంచ మార్కెట్‌లో అరకు కాఫీ ఉత్పత్తులను పెంచేందుకు, గ్రామీణ ప్రాంతాలకు అరకు కాఫీని విస్తరించేందుకు బ్యాంకుల ద్వారా రుణాలు మంజూరు చేస్తామన్నారు. తొలిదశలో 100 అరకు కాఫీ ఔట్‌లెట్లను ఏర్పాటు చేయనున్నారు. దీంతో మహిళలకు ఉపాధి లభిస్తుంది. ఈ సమావేశంలో రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి సాగర సుబ్బారావు రాష్ట్ర ఎస్టీ సెల్ కార్యదర్శి తిరుపతిరావు హుకుంపేట ఎంపీటీసీ కొమ్మ రమ దారేలా సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి మాజీ సర్పంచులు రామలింగం వెంకటరావు మాజీ ఎంపీటీసీ నూకరాజు క్లస్టర్ ఇంచార్జ్ త్రినాథ్ పార్లమెంట్ మహిళా కార్యదర్శి సత్యవతి పెదబయలు మండల మహిళా అధ్యక్షురాలు మహేశ్వరి బీజేపీ నాయకులు గంగా రాజు టీడీపీ నాయకులు అచ్చి బాబు పండు తదితరులు ఉన్నారు.

## పక్కాగా భూముల రీసర్వే ప్రక్రియ పూర్తి చేయండి

### జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్:



పాడేరు,మార్చ్10, ప్రభాతవార్త:

పక్కాగా భూముల రీసర్వే ప్రక్రియను నిర్దేశించిన గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎ. ఎస్. దినేష్ కుమార్ ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో పాడేరు డివిజన్ మండల సర్వేయర్లు, సర్వే డిప్యూటీ తాహశీల్దారులు, గ్రామ సర్వేయర్లతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే చేసేటప్పుడు తగిన జాగ్రత్తలు పాటించి భూ సరిహద్దులను సక్రమంగా గుర్తించాలని చెప్పారు. సర్వే చేయడానికి వసూళ్లకు పాల్పడితే సంబంధిత సిబ్బంది పై క్రమశిక్షణా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 22 ఎ ప్రకారం భూము రిజిస్ట్రేషన్ కు ఫారం కె, ఫారం ఎల్ లను ఆన్లైన్ చేస్తామని పేర్కొన్నారు. సర్వే నిర్వహిస్తున్నట్లు ముందుగానే ఆయా గ్రామాలకు సమాచారం అందించాలని పేర్కొన్నారు. భూముల సర్వేపై గిరిజనులకు అవగాహన కల్పించాలన్నారు. జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ మాట్లాడుతూ భూముల రీ సర్వేను ఈనెలాఖరునాటికి పూర్తి చేయాలని స్పష్టం చేసారు. పాడేరు రెవెన్యూ డివిజన్లో మండలానికి రెండు గ్రామాలను పైలట్ గ్రామాలుగా తీసుకుని సర్వే చేస్తున్నామన్నారు. పాడేరు రెవెన్యూ డివిజన్ పరిధిలో 375 గ్రామాల్లో సర్వే పూర్తి చేసారని రికార్డు వర్కు పూర్తి చేయాల్సి ఉందన్నారు. విలేజ్ సర్వేయర్ల లాగిన్లో 89, వి ఆర్ ఓల లాగిన్ లో 141, డిప్యూటీ తాహశీల్దార్లు లాగిన్ లో 15, తాహశీల్దార్లు లాగిన్ లో 78 పెండింగ్లో ఉన్నాయన్నారు. గ్రామ సభలు నిర్వహించి 13 నోటిఫికేషన్ జారీ చేయాలని అన్నారు. భూ రికార్డుల క్రమబద్ధీకరణ, వెక్టరైజేషన్ త్వరతగతిన పూర్తి చేయాలని చెప్పారు. అవసరమైన చోట మ్యుటేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. సర్వే పూర్తి చేయక పోతే గ్రామ సర్వేయర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తప్పుడు సర్వే చేయడం సర్వే చేయడానికి అక్రమంగా వసూళ్లు చేస్తున్నారని ఫిర్యాదులు వస్తున్నాయని ఆగ్రామంలో ఎవరు సర్వే చేసారో విచారించి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. లోపాలు లేకుండా సర్వేను పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సర్వే సహాయ సంచాలకులు కె. దేవేంద్రుడు, 11 మండలాల మండల సర్వేయర్లు, సర్వే డిప్యూటీ తాహశీల్దారులు, గ్రామ సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

### పాడేరు శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామివారిని తాకిన సూర్యకిరణాలు:

పాడేరు,మార్చ్10,ప్రభాతవార్త:



గిరి కైలాస క్షేత్రంలో కొలువైయున్న పాడేరు శ్రీ ఉమా నీలకంఠేశ్వర స్వామివారిని సోమవారం ఉదయం తాకిన ఆదిత్యుని కిరణాలు, ప్రత్యేకత శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి కి శివ భగవాన్ కి ఒకేసారి సూర్యకిరణాలు తాకటం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

విజయనగరం
పార్వతీపురం మన్యం
25 Glorious years
వార్త



## వృద్ధులకు అన్నదానం..

చీపురుపల్లి, మార్చి 10 ప్రభాతవార్త

చీపురుపల్లిలోని శ్రీ బాపూజీ వృద్ధ ఆశ్రమంలో శాశ్వత అన్నదాన పథకంలో భాగంగా సోమవారం నాడు ఉచిత అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. విజయనగరం పట్టణానికి చెందిన దంతులూరి కృష్ణమూర్తి రాజు ఎనిమిదవ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు దంతులూరి శ్రీపతి వర్మ శాశ్వత అన్నదాన పథకానికి తన వంతు సహాయం అందజేశారు. ఈ సందర్భంగా సోమవారం నాడు ఆయన తనయుడు దంతులూరి రవి కిరణ్ వర్మ వృద్ధాశ్రమంలోని వృద్ధులందరికీ అన్నదానం అందజేయడంతో పాటు పళ్ళు పంపిణీ చేశారు. వృద్ధాశ్రమం నిర్వాహకులు కే. లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.

## ఆకాశవాణిలో ప్రసారం కానున్న దానా మాస్టర్ ప్రసంగం

రామభద్రపురం, మార్చి 10 ప్రభాతవార్త




స్థానిక రామభద్రపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు, కవి రచయిత, విశ్లేషకుడు కిలపర్తి దాలి నాయుడు ప్రసంగం ఆకాశవాణి విశాఖపట్నం కేంద్రం ద్వారా ప్రసారం కానున్నదని ఒక ప్రకటనలో తెలిపారు. ప్రముఖ బాలసాహితీవేత్త కేంద్ర సాహిత్య అకాడమీ పురస్కార గ్రహీత నారం శెట్టి ఉమా మహేశ్వరరావు "ఈ కాలం పిల్లాడు" బాలల నవలపైన, సత్యవాడ సోదరీమణులు రాసిన "ప్రేమకు చిరునామా"కథల సంపుటిపై ఆయన ప్రసంగం ఈనెల 18వ తేదీన ప్రసారం కానున్నదని దాలి నాయుడు మాస్టారు తెలిపారు. ఈ వార్తకు ప్రధానోపాధ్యాయుడు, మరియు ఉపాధ్యాయ బృందం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిబ్బంది స్పందిస్తూ ఇది పాఠశాలకు ఎంతో గర్వకారణం అని తెలిపారు .

## యువత పోరుకు తరలిరండి : మాజీ ఎమ్మెల్యే 'బొత్స' పిలుపు



గజపతినగరం, మార్చి 10 ప్రభాతవార్త

రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఈ నెల 12వ తేదీన జిల్లా కేంద్రమైన విజయనగరంలో చేపట్టనున్న యువత పోరు కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున తరలి రావాలని తాజా మాజీ శాసనసభ్యులు, వైకాపా నేత బొత్స అప్పల నరసయ్య పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో యువత పోరుకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చంద్రబాబు ప్రభుత్వం పేద విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకుంటుందని విమర్శించారు.ఫీజు రియంబర్స్మెంట్ కి సంబంధించిన నిధులు విడుదల చేయకపోవడం వల్ల ప్రైవేట్ కళాశాలలో విద్యార్థులపై తీవ్ర ఒత్తిడి తీసుకువస్తున్నాయన్నారు. విద్యార్థులకు అండగా నిలిచేందుకు తమ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి పిలుపుమేరకు యువత పోరు కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీ అనంతరం జిల్లా కలెక్టర్ కు విద్యార్థుల ఫీజు బకాయిల చెల్లింపులు పై వినతి పత్రం అందజేయనున్నామని పేర్కొన్నారు. గతంలో తమ ప్రభుత్వం విద్యాభివృద్ధికి ఎంతో కృషి చేసిందని, విద్యారంగంలో ఎన్నో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చిందన్నారు. చంద్రబాబు ప్రభుత్వం విద్యారంగాన్ని నిర్వీర్యం చేస్తుందని విమర్శించారు. యువత పోరు కార్యక్రమంతో ఈ ప్రభుత్వ కళ్ళు తెరిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి గార తౌడు, మండల పార్టీ అధ్యక్షులు కృష్ణార్జునులు, సర్పంచులు బెల్లాన త్రినాథరావు, గిడిజాల కాము నాయుడు, ఉప సర్పంచ్ మండల సురేష్, కరణం ఆదినారాయణ, కే. పైడిపినాయుడు, పిఎస్ఎన్ మూర్తి, కర్రీ రామునాయుడు, పాండ్రంకి ప్రకాష్, ఫణీంద్రుడు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీలు అక్రమ అరెస్ట్, నిర్బంధం దుర్మార్గం

నెల్లిమర్ల,మార్చి 10 ప్రభాతవార్త

అంగన్వాడీల అక్రమ అరెస్ట్, గృహ నిర్బంధం దుర్మార్గమని సి ఐ టి యు నాయకులు కిల్లంపల్లి రామారావు అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అంగన్వాడీలు ఛలో అమరావతి కార్యక్రమం కి వెళ్తున్న వారిని అక్రమంగా అరెస్ట్ చేసి, గృహ నిర్బంధం చేయడం దుర్మార్గమన్నారు.ముఖ్యంగా అంగన్వాడీ టీచర్లకు గ్రాడ్యూటీ 1,40,000,హెల్పర్లకు 60,000వేలు ప్రభుత్వం ఇవ్వాలని, గత ప్రభుత్వం లో జిఒ ఇచ్చారని కాని రాతపూర్వకంగా అధికారుల వద్ద ఒప్పందం జరిగిందని తెలిపారు. అయితే కూటమి ప్రభుత్వం మోస పూరిత జీవో ఇవ్వడం దారుణమన్నారు. అంతే కాకుండా ఎన్నికల సమయంలో టిడిపి అంగన్వాడీ ల సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చి ఇప్పుడు వారిని అక్రమంగా అరెస్టులు చేయడం సమంజసం కాదన్నారు.అదేవిధంగా పోలీసులతో అంగన్వాడీ లను అక్రమంగా అరెస్టు చేయడమే కాకుండా సెక్టార్ మీటింగు నిర్వహించడం, గృహ నిర్బంధం వంటి చర్యలకు బయపడరని సమస్యలు పరిష్కారం కోసం మరింత ఆందోళన చేస్తారని హెచ్చరించారు.గతం లో అంగన్వాడీ లమీద టిడిపి ప్రభుత్వం చేసిన దాడి మరిచి పోలేదని తగిన బుద్ధి చెబుతారని సి ఐ టి యు నాయకులు రామారావు గుర్తు చేశారు.

## జీడి పంటకు గిట్టుబాటు ధర చెల్లించాలి..ఏపీ రైతు సంఘం డిమాండ్



కురుపాం, మార్చి 10 ప్రభాతవార్త

జీడి మామిడి (పిక్కలు)పంటకు క్వింటాకు 20 వేల రూపాయలు మద్దతు ధర ప్రభుత్వము ప్రకటించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం డిమాండ్ చేశారు. సోమవారం వారు మాట్లాడుతూ జిల్లాలో సుమారు లక్ష ఎకరాల్లో జీడి మామిడి పంట పండిస్తున్నారు. ఈ పంటకు ఒక నిర్దిష్టమైన ధర లేకపోవడంతో రైతుల చేతికి పంట వచ్చి అమ్ముకొందమనే సమయంలో వ్యాపారులు కుమ్మక్కై ఉన్నపాలంగా కేజీ జీడి మామిడి పిక్కల ధర ..100 నకు మించి కొనడం లేదని సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుడితి అప్పలనాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత వ్యవసాయ పంటలైన వరి,మొక్కజొన్న, గోధుమ,చెరకు,వేరుశనగ తదితర పంటలకు ఏ విధమైన ధరలు నిర్ణయం చేస్తున్నారో అదే పద్ధతుల్లో జీడి మామిడి పంటలకు ప్రభుత్వమే ధరలను ప్రకటించి రైతు సేవా కేంద్రాలు, జిసిసి మరియు ఇతర అంగాల ద్వారా జీడి మామిడి రైతుల నుంచి పంటను సేకరించి న్యాయం చేయాలని కోరారు.

### కమిటీ ఏర్పాటు..

ఆంధ్రప్రదేశ్ జీడి మామిడి రైతుల జిల్లా కన్వీనర్ సమితి 9 మందితో ఏర్పాటు చేశారు. కన్వీనర్గా పువ్వల ప్రసాద్ జిల్లా కన్వీనర్గా ఎన్నుకోవడం జరిగింది అన్నారు. ఈనెల 11 నుంచి 17 తేదీ మధ్యలో గ్రామ సచివాలయాలకి విజ్ఞాపన పత్రాలు అందించటం. మార్చి 20న సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం పార్వతీపురంలో ధర్నా కు పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగన్న,రామ్మూర్తి, విడ్డిక సూర్యనారాయణ, ఆరిక బుడ్డయ్య, ఊయక మల్లేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు పక్కనే పార్కింగ్ ట్రాఫిక్ సమస్యలు.

శృంగవరపుకోట, మార్చి 10 ప్రభాతవార్త



ఎస్.కోటలోని షిర్డీసాయి ఆలయ జంక్షన్ వద్ద నిత్యం ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయి. ఆలయం ప్రాంగణంలో రోడ్డు పక్కనే ఉదయం నుంచి సాయంత్రం వరకు కార్లు,ఆటోలు,మోటార్ సైకిల్ వాహనాలు పార్కింగ్ చేయడం వలన ఆయా జంక్షన్ వద్ద రాకపోకలు సాగిస్తున్న పలు వాహన చోదకులు ట్రాఫిక్ సమస్యలతో సతమతమవుతున్నట్లు తెలుస్తుంది.ఆలయం పరిధిలో అసలే ఇరుక రహదారి దీంతో రోడ్డు పక్కనే వాహనాల పార్కింగ్ ఇలా రోజు ఇదే పరిస్థితి నెలకొనడంతో విపరీతమైన ట్రాఫిక్ సమస్యలు తలెత్తున్నట్లు సమాచారం.ఎస్.కోట పోలీసు అధికారులు స్పందించి షిర్డీసాయి ఆలయం వద్ద నెలకొంటున్న ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పలువురు వాహన చోదకులు కోరుతున్నారు.

## కూటమి పార్టీలకు యువకులు బిగ్ షాక్ : మాజీ డీసీఎం

సాలూరు, మార్చి 10 ప్రభాతవార్త



సాలూరు పట్టణ వెలమ పేటకు చెందిన టిడిపి జనసేన పార్టీలకు చెందిన కొందరు యువకులు మాజీ డిప్యూటీ సీఎం పీడికి రాజన్నదొర సమక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. సోమవారం ఉదయం మాజీ డిప్యూ టీ సీఎం క్యాంప్ కార్యాలయం వద్ద సుమారు 25 మంది యువకులకు వైసీపీ కండువా కప్పి ఆయన పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం రాజన్నదొర మాట్లాడుతు మా అధినేత జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు యువతరం కదిలిందని అలాగే యువకులు పార్టీలోకి చేరుతు న్నారు అన్నారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం చదువు కున్న విద్యార్థులకు యువకులకు సంక్షేమ పథ కాలు ఇవ్వకుండా దారుణంగా మోసం చేస్తుందని మండిపడ్డారు. అలాగే నిరుద్యోగులు కూడా ఉద్యోగాలు ఇవ్వకుండా దగా చేసిందని స్పష్టం చేశారు. వైసీపీ చైర్పర్సన్ ఈశ్వరమ్మ, అప్పలనాయుడు, గిరి రఘు, వెంకటరమణ, కర్రి మహేష్ తదితరులు పాల్గొన్నారు

## వైభవంగా వెంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు

గరివిడి, మార్చి 10 ప్రభాతవార్త



స్థానిక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో 27 వ వార్షిక బ్రహ్మోత్సవ వేడుకలు మూడు రోజులు పాటు వైభవోపేతంగా జరిగాయి. ఆలయ ధర్మ కర్త ఏలూరు గున్ను నేతృత్వంలో మూడు రోజులు పాటు శ్రీవారి కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అష్టోత్తర కలశాభిషేకం అనంతరం శ్రీవారి కి భక్తులు విరాళాలు తో ఏర్పాటు చేసిన వెండి కిరీటం అలంకరణ తో భక్తులకు కి దర్శనం కల్పించారు. మూడు రోజులు పాటు నిర్వహించిన వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ప్రత్యేక పూజలు,హోమాలు ఇతర కార్యక్రమాల్లో భక్త జనావళి పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీవారి పూజలు తో భక్తులు తరించారు. ఆధ్యాత్మిక ప్రవచనాలతో భక్త జనం తన్మయత్వం చెందారు.

## కాండం తొలుచు పురుగు పట్ల జాగ్రత్తగా ఉండాలి

పాచిపెంట, మార్చి 10 ప్రభాతవార్త :



మండలంలో సాధారణంగా రబీ సీజన్లో వరి పంట సాగు జనవరి నెల ఆఖరణ ప్రారంభం అవుతుందని ఇలా ఆలస్యంగా వరి నాట్లు వేసినట్లయితే కాండం తొలుచు ఆశిస్తుందని కాబట్టి రైతులు నివారణ చర్యలు చేపట్టాలని వ్యవసాయ అధికారి కె తిరుపతిరావు అన్నారు. చెరుకుపల్లి గ్రామంలో గ్రామ వ్యవసాయ సహాయకులు కె నాగమణి తో కలిసి వరి పంట పొలాలను పరిశీలించారు .ఈ సందర్భంగా పీక పురుగు లేదా కాండం తొలుచు పురుగు వరి పంటను ఆశించిందని తల్లి రెక్కల పురుగు ఆకు చివర్లలో గుంపులుగా గుడ్లు పెడుతుందని పిల్ల పురుగులు గుడ్ల నుండి పొదిగిన తర్వాత కాండం మొదలుకు చేరి మనందరం చేసి వేర్ల నుండి నీరు పోషకాలు అందకుండా చేయడం వలన గొట్టం లాగా తయారవుతుందని దీనిని లాగితే సులభంగా బయటకు వస్తుందని తెలిపారు. దీని నివారణకు కార్ టాప్ హైడ్రోక్లోరైడ్ అనే మందును లీటర్ నీటికి రెండు గ్రాములు కలిపి పిచికారి చేసుకోవాలని లేదా అగ్ని అస్త్రం ఎకరానికి ఐదు లీటర్లు పిచికారి చేసుకోవాలని పంట బాగా తడిచేటట్టు చూడాలని తెలిపారు అంతేకాకుండా ఎంటియు 1 0 1 0 రకానికి అక్కడక్కడ అగ్గి తెగులు సోకిందని నివారణకు ట్రై సైకలాజోల్ అనే మందును లీటర్ నీటికి ఒక మిల్లీ లీటర్ మందు కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. ఈ దశలో పికపురుగులు నివారించుకోకపోతే కంకి వచ్చిన తర్వాత గింజలు నిండుకోకుండ ఉండి కంకి వస్తుందని అప్పుడు నష్టపరిమితే అధికంగా ఉంటుందని కాబట్టి పిలక దశలోనే నివారించుకోవాలని తెలిపారు.

## ప్రకృతి వ్యవసాయ సార్వత్రిక సూత్రాలు ప్రతి రైతుకూ చేరాలి

### రీజనల్ తీమొటిక్ లీడ్ కే...ప్రకాశ్

గరుగుబిల్లి, మార్చి 10 ప్రభాతవార్త :

తోటపల్లి జట్టు ట్రస్ట్ కార్యాలయ ప్రాంగణంలో జట్టు వ్యవస్థాపకులు డా.డి పారి నాయుడు అధ్యక్షతన కురుపాం, జియ్యమ్మ వలస, గుమ్మలక్ష్మీపురం మండలాలకు చెందిన 130 మంది ప్రకృతి వ్యవసాయ కార్యకర్తలకు ఖరీఫ్ ప్రణాళిక తయారిపై 3 రోజుల శిక్షణా కార్యక్రమం ఈరోజు నుండి ప్రారంభించడం జరిగినది. ఈ సందర్భంగా కె. ప్రకాష్ మాట్లాడుతూ ఉత్తరాంధ్ర తీర ప్రాంత పరిధిలోని ప్రకృతి వ్యవసాయం చేస్తున్న మరియు చేయాలని అనుకునే రైతులు మొదటిగా రానున్న ఖరీఫ్ లో చేయవలసిన ప్రకృతి వ్యవసాయ కార్యక్రమాలలో భాగంగా ప్రకృతి వ్యవసాయ సార్వత్రిక సూత్రాలను ప్రతి రైతుకూ చేరేలా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బడి నుండి పొలం బడికి సిలబస్ కన్సల్టెంట్ తుంబలి శివాజీ, ఎన్.ఏఫ్.ఏలు జి.అన్నపూర్ణ, శారద, తిరుపతి, ముసలయ్య, దేవీ ప్రసాద్,అంబోజి, సత్యం నారాయణ,మాస్టర్ ట్రైనీ లు, స్వామి నాయుడు, శ్రీరామ్, నరసింహ, నిర్మల, మూడుమండలాల లి1, లి2, లి 3 కార్య కర్తలు పాల్గొన్నారు

## ప్రతిరైతు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలి

మక్కువ, మార్చి 10 ప్రభాతవార్త

రైతు సేవా కేంద్రాలలో ప్రతి రైతుకు ఒక విశిష్ట సంఖ్య ను ఇస్తున్నాం అని ఏవో బి శ్రీనివాసరావు తెలిపారు . దీనికి గాను రైతులు రైతు సేవా కేంద్రం లో గల వ్యవసాయ సహాయకులును సంప్రదించి వారి యొక్క ఆధార్ పట్టాదారు పాసు పుస్తకం తీసుకొని వెళ్లి రైతు సేవా కేంద్రం సహాయకులుని కలిసినట్లు అయితే ఏపీ ఎఫ్ ఆర్ పోర్టల్ లో నమోదు చేసి రైతుకి ఒక గుర్తింపు సంఖ్యను ఇస్తారు. ఇప్పటికే మన మండలంలో ఎక్కువ మంది రైతు సోదరులు రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరిగిందన్నారు. నమోదు చేసుకొని రైతులు ఎవరైనా ఉన్నట్లు అయితే వారు అందరూ కూడా మీ పరిధి లో గల రైతు సేవా కేంద్రం కి వెళ్లి ఏపీ ఎఫ్ ఆర్ పోర్టల్ రైతులు నమోదు చేసుకోవాలని సూచించారు.

## పని ఒత్తిడి తగ్గించండి

మెరకముడిదాం, మార్చి 10 ప్రభాతవార్త



మండలంలో ఉన్న కార్యదర్శులకు 39 రకాల పనులు అప్పజెబుతుండటంతో పని ఒత్తిడితో తమకు తలకు మించిన భారం అవుతుందని సోమవారం పంచాయతీ కార్యదర్శులు అందరూ కలిసి మండల అభివృద్ధి అధికారికి వినతి పత్రం అందజేశారు. శెలవు రోజుల్లో సర్వేల రూపంలో పని చేయిస్తున్నారని వారు వినతి పత్రంలో తెలిపారు. తమ సమస్యను తక్షణమే జిల్లా అధికారుల దృష్టికి తీసుకురావాల్సిందిగా వారు డిమాండ్ చేశారు. మండల పంచాయతీ కార్యదర్శుల యూనియన్ అధనయక్షుడు జె.మురళీకృష్ణ ఉపాధ్యక్షుడు ఎన్.రూపావతి, జనరల్ సెక్రటరీ పి.రాంబాబు కోశాధికారి ఇ.గౌరినాయుడు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీలో డబ్బులు లేవు జీతాలు ఎలా?

సాలూరు, మార్చి 10 ప్రభాతవార్త :

పారిశుధ్య కార్మికులకు జీతాలు ఇవ్వాలంటే మున్సిపా లిటీలో డబ్బులు లేవని బకాయి పన్నులు కలెక్షన్ తక్కు వ అవుతున్నందున ఈ పరిస్థితి ఉన్నదని మున్సి పల్ అధికారులు క్లారిటీ ఇచ్చారు. సోమవారం ఉదయం పారిశుధ్య కార్మికుల విధులను బహిష్కరించి మున్సి పల్ కార్యాలయం వద్ద నిరసన చేపట్టడంతో చైర్ పర్సన్ ఈశ్వరమ్మ, కమిషనర్ సత్యనారాయణ వారి వద్దకు వెళ్లి మాట్లాడారు. మీ సమస్యలు త్వరలో పరిష్కరిస్తా మని కార్మికులకు భరోసా ఇచ్చారు. మేనేజర్ మాట్లా డుతూ పట్టణంలో వివిధ టేక్స్ ల రూపంలో రావాల్సి న కలెక్షన్ తక్కువ వస్తుందని అందువలనే బకాయిపడిన జీతాలు జాప్యం అవుతుందని స్పష్టం చేశారు. ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ రాజీవ్, మున్సి పల్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోగుల చెంతకే ఎక్స్రే మిషన్



పార్వతీపురం, మార్చి 10, ప్రభాతవార్త

గిరిజన ప్రాంతాల్లోని క్షయవ్యాధి రోగుల చెంతకే సంచార ఎక్స్ రే మిషన్ అందుబాటులోకి తీసుకువచ్చినట్లు జిల్లా కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్ తెలిపారు. కలెక్టర్ కార్యాలయ పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో షిప్పింగ్ కార్పొరేషన్ అఫ్ ఇండియా విరాళంగా అందించిన సంచార ఎక్స్ రే మిషన్ యూనిట్ ను జిల్లా కలెక్టర్ సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుమ్మలక్ష్మీపురం, కురుపాం మండలాల్లో క్షయవ్యాధి గ్రస్తులు ఎక్కువగా ఉన్నారని అన్నారు. అటువంటి వారందరూ ఇకపై ఎక్స్ రే కొరకు పార్వతీపురం ప్రభుత్వ ఆసుపత్రికి రావలసిన అవసరం లేదని, ఈ మిషన్ ద్వారా రోగుల ఇంటి వద్దనే ఎక్స్ రే తీసుకునే సౌలభ్యం అందుబాటులోకి వచ్చిందని చెప్పారు. శరీరంలోని ఏ భాగాన్ని అయిన ఎక్స్ రే తీసుకోవచ్చని, దీంతో రోగులకు సేవలు మరింత సులభతరం అవుతుందని అన్నారు. రూ.30 లక్షల విలువ గల ఈ యూనిట్ ను షిప్పింగ్ కార్పొరేషన్ అఫ్ ఇండియా కమాండర్ వై.ఫణీంద్ర విరాళంగా అందించారని కలెక్టర్ ఈ సందర్భంగా తెలియజేస్తూ, ఆయనకు అభినందనలు కలెక్టర్ తెలిపారు.

## జయద్వాని చారిటిబుల్ ట్రస్ట్ మెడికల్ క్యాంపు




బొబ్బిలి, మార్చి 10 ప్రభాతవార్త :

జయద్వానిచారిటిబుల్ ట్రస్ట్ ఆద్వయంలో ఉచిత మెగా మెడికల్ కా య్రంపు నిర్వహించారు. సోమవారం పట్టణపరిదిలో ఉన్న మల్లంపేట గ్రామంలో సంస్థ చైర్మన్ కోటసూర్యనారాయణ ఆద్వర్యంలో నెలిమర్ల మిమ్స్ వైద్యకళాశాల డాక్టర్లు విచ్చేసి ఉచిత మెగా మెడికల్ క్యాంపు సుమార్ 150మంది కి నిర్వహించారు. వారికి శస్త్ర చికిత్స ఆవసరమైనవారికి నెల్లిమర్ల ఆసుపత్రిలో ఉచితంగా నిర్వహించాడానికి పరీక్షలు చేసి వారిని ఉచితవాహాసంలో తీసుకు వెల్లుటకు నిర్ణయించారు .అనంతరం ఇక్కడ వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేసారు. వారికి మద్యాహ్నం బోజప పెట్టి రోగులకు ఇళ్లకు పంపించారు .ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు తదితరులు ఉచితంగా సేవలు అందజేశామని సంస్థ ప్రతినిధి తెలియజేశారు.

## అసెంబ్లీలో సమస్యలను ప్రస్తావించిన అదితి

విజయనగరం, మార్చి 10 ప్రభాతవార్త ప్రతినిధి



విజయనగరం శాసనసభా నియోజకవర్గ పరిధిలోని పలు సమస్యల గురించి ఎమ్మెల్యే పూసపాటి అదితి విజయలక్ష్మీ గజపతి రాజు సోమవారం అసెంబ్లీలో ప్రస్తావించారు. ఆ యా సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. విజయనగరంలోని బీసీ సంక్షేమ హాస్టళ్ళు, శాంతినగర్లోని మత్స్యకార కమ్యూనిటీ భవన మరమ్మతుల గురించి ఆమె సభలో ప్రస్తావించారు. బీసీ జనాభా ఎక్కువగా ఉన్న విజయనగరంలో ఆరు బీసీ హాస్టళ్ళు ఉన్నాయని, వీటిలో జొన్నవలసలోని హాస్టల్ పూర్తిగా శిధిలావస్థకు చేరుకుందని ఆమె వివరించారు. దీని పున:నిర్మాణం కోసం ఒక కోటీ 90 లక్షలతో పాటు మత్స్యకార భవనానికి పధ్నాలుగు లక్షలు మంజూరు చెయ్యాలని ఆమె కోరారు.

## పంచాయతీ కార్యదర్శులపై పని భారం తగ్గించాలి



దత్తిరాజేరు, మార్చి 10 ప్రభాతవార్త :

దత్తిరాజేరు గ్రామ పంచాయతీ కార్యదర్శులపై కూటమిప్రభుత్వం పని భారాన్ని ఒత్తిడిని తగ్గించాలని మండల పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు జగన్ డిమాండ్ చేశారు మండల పరిషత్ కార్యాలయంలో వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులతో కలిసి సీనియర్ అసిస్టెంట్ నాగేశ్వరరావుకు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో జగన్ మాట్లాడుతూ ప్రభుత్వంవివిధ రకాల సర్వేలు తీసుకువచ్చి పని భారాన్ని పెంచేందని ప్రభుత్వం నిర్దేశిత కార్యక్రమాల అమలు పరుస్తూ సెలవుదినాల కానీ పండగల కానీ వినియోగించడానికి ఏమాత్రం అవకాశం లేక మరియు కుటుంబ సభ్యులతో సమయం గడపలేక వివిధ రకాలైనటువంటి సిబ్బందిలకు గురి అవుతు న్నామన్నారు గ్రామపంచాయతీలో 40 రకాలు ప్రభుత్వ సేవలను ప్రతిరోజు ప్రజలకు అందించడం జరుగుతుందని అవికాక ప్రభుత్వం వేరేగా సర్వేలు చేయమని పని భారం పెరగడం వల్ల మానసిక ఒత్తిడి పెరిగి అనారోగ్యానికి గురవుతున్నామన్నారుఈ విషయం ప్రభుత్వానికి తెలియజేస్తూ పంచాయతీ కార్యదర్శి పై పడుతున్న అధిక పని భారం నుండి పని ఒత్తిడి నుంచి ఉపశమనం కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరడమైనది సూరి నాయుడు అప్పారావు పాల్గొన్నారు.

## నెల్లిమర్లలో ఘనంగా వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు ప్రారంభం..

నెల్లిమర్ల మార్చి 10 ప్రభాతవార్త :

నెల్లిమర్లలో నూతనంగా నిర్మించిన విద్యా గణపతి సరస్వతీ పూర్వక నగరేశ్వర సహిత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ప్రతిష్ట మహోత్సవాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ పూజా కార్యక్రమాలు మూడు రోజులు జరగనున్నాయి. ఈ నెల 12 తేదీ బుధవారం ఉదయం 10:39 గంటలకు కన్యకా పరమేశ్వరి ప్రతిష్ట జరగనున్నది. ఇందులో భాగంగా తొలి రోజు సోమవారం శిలామూర్తులతో కర్దీపిక, స్వస్తివాచన మంగళ వాయిద్యములతో గోమాత, సమేత పుణ్య దంపతులచే యాగశాల ప్రవేశము, భూత బలి విగ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనము, పంచగవ్య ఆరాధన, ఋత్విక్ వరుణ, దీక్షాధారణ, అఖండ దీపారాధన, సుందరకాండ సప్తశతి, వేద పారాయణ, నవగ్రహ, క్షేత్రపాలక యోగిని, వాస్తు, సర్వతోభద్ర మండపారాధన, ప్రధాన కల్పస్థాపన తదితర కార్యక్రమాలను వేద పండితులు నిర్వహించారు. సాయంత్రం నాలుగు గంటలకు మృత్సం గ్రహణం, అంకురారోపణ నిర్వహించారు. ఐదు గంటలకు అగ్ని ప్రతిష్టాపన, మూర్తి హోమ పూర్వక మూలమంత్ర హోమములు,6 గంటలకు ధ్వ జారోహణం క్షీరాధివాసం రాత్రి 9 గంటలకు బలిహరణ నీరాజనం మంత్ర పుష్పాలు వేద స్వస్తి తదితర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలు చంద్రమోళి కామేశ్వర శర్మ ఆధ్వర్యంలో ఋత్వికులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్మాణం కమిటీ ప్రతినిధులు అశోక్ కుమార్ కొత్త శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## లోకం మాధవి ఆధ్వర్యంలో వైఎస్సార్సీపీ నుంచి 50 కుటుంబాలు జనసేనలో చేరిక

### పార్టీలో నూతన ఉత్సాహం

భోగాపురం, మార్చి 10 ప్రభాతవార్త :

నెల్లిమర్ల నియోజకవర్గంలోని భోగాపురం గ్రామం ఎస్సీ బీసీ కాలనీలో భీమ్ యువజన సంఘం అధ్యక్షుడు గుడివాడ శ్రీనివాసరావు మరియు వారి సంఘం సభ్యులు సుమారు 50 కుటుంబాల నుంచి వైసీపీ పార్టీ నుంచి జనసేన పార్టీ సిద్ధాంతాలను ఆకర్షితులై పార్టీలో చేరారు. నెల్లిమర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే శ్రీమతి లోకం మాధవి గారి ఆధ్వర్యంలో సభ్యులకు జనసేన కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు కాకర్లపూడి శ్రీనివాస్ రాజు గారు, పల్లంట్ల జగదీష్, పళ్ళ రాంబాబు, వరుపుల సుధాకర్, పడాల శ్రీనివాసరావు , గుండప్పు సూర్యా రావు, మాతా నవీన్, సిరిగుడి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు. పార్టీలోకి కొత్త సభ్యులను ఆహ్వానిస్తూ, జనసేన సిద్ధాంతాలను మరింత ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయడానికి కృషి చేస్తామని నాయకులు తెలిపారు. భవిష్యత్తులో ఇంకా ఎక్కువ మంది జనసేనలో చేరేందుకు ఆసక్తి చూపుతున్నారని పేర్కొన్నారు.

## డిఎం అండ్ హెచ్ఓ ఆకస్మిక తనిఖీ

గజపతినగరం, మార్చి 10 ప్రభాతవార్త :

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి (ఢిఎం హెచ్ఓ)డాక్టర్ జీవనరాణి సోమవారం మండలంలోని మరుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. కేంద్రంలోని రికార్డులు, రిజిస్టర్లు పరిశీలించారు. అలాగే రోగుల రికార్డు,టీకాలు గది ని పరిశీలించి వైద్యాధికారి డాక్టర్ సాయికృష్ణ రెడ్డికి పలు సూచనలు చేశారు. ఆస్పత్రిలో అందజేస్తున్న వైద్య సేవలు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.

बैंक ऑफ़ बड़ौदा Bank of Baroda

### బ్యాంక్ ఆఫ్ బరోడా

కొత్తగ్రహారం (మెయిన్) బ్రాంచ్, ఎన్సిఎస్ థియేటర్ దగ్గర, విజయనగరం జిల్లా - 535002, ఆంధ్రప్రదేశ్.
ఫోన్: 08922 - 224060, Email: vizkot@bankofbaroda.com, Web: www.bankofbaroda.com

అధీకృత అధికారి పేరు : శ్రీ బి. వెంకటేష్ (చీఫ్ మేనేజర్), మొబైల్ నెం.7995565169

### స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన

అపెండిక్స్- IV – A (రూల్ 6 (2) & 8(6) చూడుము)

(సెక్యూరిటీ ఇంటరస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 6(2) & 8(6) లోని నిబంధనలతో చదువుకోవలసిన సెక్యూరిటైజేషన్ & రీకన్స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ & ఎన్ఫోర్స్మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 క్రింద స్థిరాస్తుల అమ్మకము కొరకు ఇ-వేలం అమ్మకం ప్రకటన)

సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **బ్యాంక్ ఆఫ్ బరోడా** వారు **ఋణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారులు** చెల్లించవలసిన దిగువ తెలిపిన బకాయి మొత్తము + వడ్డీ, ఇతర ఖర్చులు వసూలు కొరకు సెక్యూర్డ్ క్రెడిటార్ అయిన **బ్యాంక్ ఆఫ్ బరోడా** యొక్క అధీకృత అధికారి వారిచే స్వాధీనత పరుచుకోబడిన బ్యాంక్ తనఖా/అధీనంలో నున్న దిగువ వివరించిన స్థిరాస్తి "ఎక్కడ ఎలా వున్నది అక్కడ " మరియు " అక్కడ ఏమున్నదో అదే " పద్ధతి పై విక్రయించబడునవి యావన్మంది ప్రజానీకమునకు మరియు ప్రత్యేకంగా **ఋణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారులకు** ఇందుమూలముగా సూచించటమైనది. **ఋణగ్రహీతలు, తనఖాదారులు మరియు హామీదారులు,** బకాయిలు, ఆస్తుల వివరాలు, ఇ-వేలం తేది, సమయం, రిజర్వు ధర, ధరావత్తు మరియు బిడ్డు పెంచు మొత్తం వివరములు దిగువ తెలుపబడినవి.

**ఋణగ్రహీతలు / తనఖాదారులు / హామీదారుల పేర్లు మరియు చిరునామా: శ్రీ అగురు వెంకటరావు,** తండ్రి : అగురు సన్యాసప్పాడు **(ఋణగ్రహీత), శాశ్వత చిరునామా :** ఫ్లాట్ నెం.ఎఫ్2, ఆర్.కె. రెసిడెన్సీ, వినాయక నగర్, విజయనగరం, ఆంధ్రప్రదేశ్ – 535001. **వేరొక చిరునామా :** డి.నెం.20-21-18, ఫ్లాట్ నెం. ఎస్-3, రెండవ ఫ్లోర్, ఆర్.కె. రెసిడెన్సీ, ఫ్లాట్ నెం.లు 17 & 18, సర్వే నెం.89/12, నాయుడు కాలనీ, వినాయక నగర్, విజయనగరం, ఆంధ్రప్రదేశ్ – 535001. **ప్రస్తుత చిరునామా :** ఫ్లాట్ నెం.ఎస్-1, ఆర్.కె. రెసిడెన్సీ, వినాయక నగర్, విజయనగరం, ఆంధ్రప్రదేశ్ – 535001.

**బ్యాంక్కు రావలసిన మొత్తం బకాయి: తేది.05.05.2022 నాటికి రూ.15,07,571/-** (అక్షరాల పదిహేను లక్షల ఏడు వేల ఐదు వందల డెబ్బై ఒక్క రూపాయలు మాత్రమే) + అన్ సర్వీస్డ్ వడ్డీ **రూ.40,690/-** + ఇంకా విధించని వడ్డీ **రూ.9,345.82/-** + అమలు తేదీ వరకు వడ్డీ మరియు ఇతర ఛార్జీలు మొదలగునవి.

**ఆస్తుల వివరములు (స్వాధీనత స్వభావం : భౌతిక):**

**శ్రీ అగురు వెంకటరావు గారు తనఖా పెట్టిన ఆస్తి:** ఆంధ్రప్రదేశ్, విజయనగరం – 535001, వినాయక నగర్, నాయుడు కాలనీ, డి.నెం.20-21-18, సర్వే నెం.89/12 పార్ట్, ఫ్లాట్ నెం.లు 17 & 18 లోని "ఆర్ కె రెసిడెన్సీ" అను పేరు గల భవనం 1010 చ॥అ॥ల ప్లింత్ ఏరియా (అన్నీ ఏరియాలు మరియు బాల్కనీలతో సహా) కలిగిన, రెండవ అంతస్తునందు గల ఆర్సిసి నివాస ఫ్లాట్ నెం.ఎస్-3 ఆస్తి **శ్రీ అగురు వెంకటరావు, తండ్రి : అగురు సన్యాసప్పాడు** గారి పేరున కలదు. **హద్దులు: తూర్పు:** ఫ్లాట్ నెం.ఎస్-4 తదుపరి ఓపెన్ టు స్కై, **దక్షిణం:** శివానంద అపార్ట్మెంట్ ప్రహరీ గోడ మీద గల ఓపెన్ టు స్కై, **పడమర:** ఓపెన్ టు స్కై కొంతమేర, ఫ్లాట్ నెం.ఎస్-2 తదుపరి వరండా కొంతమేర, **ఉత్తరం:** అపార్ట్మెంట్ ఖాళీ స్థలం మీద గల ఓపెన్ టు స్కై.

**రిజర్వు ధర : రూ.24,29,000/-** (అక్షరాల ఇరవై నాలుగు లక్షల ఇరవై తొమ్మిది వేల రూపాయలు మాత్రమే)
**ధరావత్తు : రూ.2,42,900/-** (అక్షరాల రెండు లక్షల నలభై రెండు వేల తొమ్మిది వందల రూపాయలు మాత్రమే)
**బిడ్ పెంపుదల మొత్తం : రూ.10,000/-** (అక్షరాల పది వేల రూపాయలు మాత్రమే)

**ఇ-వేలం తేది మరియు సమయం : 28-03-2025 మ॥ 02.00 గం॥ల నుండి సా॥ 06.00 గం॥ల వరకు వేలం ముగిసేవరకు ప్రతీ 10 నిమిషాలకు ఒక్కసారి అన్లిమిటెడ్ ఆటో ఎక్స్టెన్సన్ ఉండును.**

పై ఆస్తులను తేది.12-03-2025 నుండి 24-03-2025 వరకు ఉ॥11.00 నుండి సా॥ 04.00 గం॥ల వరకు తనిఖీ చేసుకోగలరు.

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కోసం సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క బ్యాంక్ వెబ్ సైట్ :**https://www.bankofbaroda.in/e-auction.htm and https://Baanknet.com** లింక్ను రిఫర్/విజిట్ చేయండి. ఆసక్తి గల బిడ్డర్లు అధీకృత అధికారి యొక్క ఫోన్ నెం.: **08922-224060**, మొబైల్ : **7995565169** ను సంప్రదించగలరు.

తేది : 10-03-2025, ప్రదేశం : విజయనగరం — సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ బరోడా

## రేపటి నుంచి శ్రీరాధాకాంత స్వామి ఉత్సవాలు



కోటబొమ్మాళి, మార్చి 10 ప్రభాతవార్త

మండలం కొత్తపల్లి గ్రామంలో ఈ నెల 12వ తేదీ నుంచి 14వ తేదీ వరకు శ్రీరాధాకాంత స్వామి డోలో మహోత్సవాలు ఘనంగా నిర్వహించడం జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించాలని కొత్తపల్లి రామకృష్ణాపురం గ్రామస్తులు కోరారు. ఈ మూడు రోజులు స్వామి వారికి వివిధ రకాల ప్రత్యేకపూజలు నిర్వహించడం జరుగుతుందని, అలాగే ప్రతి రోజు రాత్రి 10 గంటల నుంచి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని గ్రామస్తులు కోరారు.

## పశువులకు ముమ్మరంగా గాలికుంటు వ్యాధి టీకాలు

### -పశువైద్యాధికారి కిరణ్‌కుమార్



కోటబొమ్మాళి, మార్చి 10 ప్రభాతవార్త

గ్రామాల్లో పశువులకు ముమ్మరంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరుగుతుందని కోటబొమ్మాళి పశువైద్యాధికారి డాక్టర్ లఖినేని కిరణ్‌కుమార్ అన్నారు. జాతీయ గాలికుంటు వ్యాధి నివారణ కార్యక్రమంలో భాగంగా సోమవారం మండల చిట్టేవలస, చలమయ్య పేట, సింహాద్రిపురం గంగరాం, కొత్తపేట, సరియాపల్లి, చిన్నహరిశ్చంద్రపురం, సౌడాం, బంజీరుపేట తదితర గ్రామాల్లో 637 పశువులకు వేయడం జరిగిందన్నారు. టీకాలు కార్యక్రమం చల్లని వేళల్లో మాత్రమే వేయాలని, ఉదయం 6 నుంచి 9.30 గంటల వరకు పశువైద్యాధికారి పర్యవేక్షణలో వేసుకోవాలి, 3 నెలలు దాటిన పశువులు అన్నింటికి టీకాలు వేయాలి, చూడు పశువులకు కూడా చేయవచ్చు. నిండు చూడు పశువులకు వేయకూడదన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య సహాయకులు లక్ష్మీనరసమ్మ, పద్మ, తరుణమ్మ, వెంకటేష్, చిరంజీవి, రాంబాబు, పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీగా గ్రీష్మ ఎంపిక పట్ల హర్షం

కోటబొమ్మాళి, మార్చి 10 ప్రభాతవార్త

ఎమ్మెల్సీగా కావలి గ్రీష్మ ఎంపిక పట్ల మండల టీడీపీ ఎస్సీ విభాగం ప్రతినిధులు చింతల సింహాచలం, దువ్వారపు సింహాచలంలు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. కూటమి ప్రభుత్వం ఎస్సీలకు సామాజిక స్థానం కల్పించిందన్నారు. గ్రీష్మ తల్లి కావలి ప్రతిభాభారతి గత టీడీపీ హయాంలో పలు శాఖల మంత్రిగా, ఎమ్మెల్సీగా పని చేశారని వారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు, కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడుకు, రాష్ట్ర వ్యవసాయశాఖామంత్రి కింజరాపు అచ్చెన్నాయుడుకు అభినందనలు తెలిపారు.

## ఫీజు పోరు...యువత పోరు కార్యక్రమాన్ని విజవంతం చేయండి

### నియోజకవర్గ బూత్ కమిటీల అధ్యక్షుడు వినోద్



కోటబొమ్మాళి, మార్చి 10 ప్రభాతవార్త

వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీన శ్రీకాకుళంలో జరుగు ఫీజుపోరు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ టెక్కలి నియోజకవర్గ బూత్ కమిటీల అధ్యక్షులు సింగుపురం వినోద్ కోరారు. ఈయన సోమవారం ఉదయం 9 గంటలకు టెక్కలి పార్టీ కార్యాలయం వద్దకు చేరుకుని నియోజకవర్గ ఇన్‌చార్జ్ పేరాడ తిలక్ అధ్యక్షతన ర్యాలీగా బయలుదేరి శ్రీకాకుళం కలక్టరేట్ దగ్గరకు చేరుకోవడం జరుగుతుందని అన్ని గ్రామాల నుంచి విద్యార్థులు తల్లిదండ్రులతో పాటు కార్యకర్తలు, నాయకులు, యవకులు అందరూ హాజరవ్వాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ దుబ్బ వెంకటరావు, మండల యువజన విభాగం అధ్యక్షుడు మెండ జగన్, మండల విద్యార్థి విభాగం అధ్యక్షుడు పవన్‌కుమార్, ఎంపీటీసీ గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆలయ ప్రతిష్ట కార్యక్రమం



కంచిలి, మార్చి 10 ప్రభాతవార్త

కంచిలి మండలం జాడుపూడి పంచాయతీ బసవపుట్టుగ గ్రామంలో సోమవారం పాత పట్నం అమ్మవారు పాలపోలమ్మ అమ్మవారి ఆలయ ప్రతిష్ట కార్యక్రమం ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో బుడ్డెపు కామేశ్వరరెడ్డి, గ్రామస్తులు, పెద్దలు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## సావిత్రిభాయి పూలే వర్ధంతి



కంచిలి, మార్చి 10 ప్రభాతవార్త

సావిత్రిబాయి పూలే వర్ధంతి సందర్భంగా కంచిలి మండల విద్యాశాఖ కార్యాలయం నందు ఉన్న ఆమె విగ్రహానికి ఎంఈఓలు సప్పటి శివరాంప్రసాద్, కె.చిట్టిబాబు నివాళులు అర్పించారు. ఉపాధ్యాయ సంఘం సభ్యులు, మహిళా ఉపాధ్యా యినులు, ఉపాధ్యాయలు, కార్యాలయ సిబ్బంది, సిఆర్‌ఎంటిలు పాల్గొన్నారు.

## హోలీ సందర్భంగా ప్రత్యేక స్టోర్

టెక్కలి, మార్చి 10 ప్రభాతవార్త

రానున్న హోలీ పండుగ సందర్భంగా ప్రత్యేకమైన స్టోర్‌ను అందుబాటులోకి తీసుకు వచ్చినట్లు అమెజాన్ డాట్ ఇన్ ప్రతినిధి వెల్లడించారు. హెర్బల్ రంగులు, పిచికారీలు, వాటర్ బెలూన్లు, ఫ్యాషన్, బ్యూటీ, హోమ్ డెకార్, టెక్ మరియు ఇంకా ఎన్నో హోలీ అవసరాలపై 50శాతం వరకు రాయితీ అందిస్తున్నామన్నారు. ఎక్స్‌ఛేంజ్ ఆఫర్లు, బ్యాంక్ డిస్కౌంట్‌లు, అమెజాన్ పే లేటర్, నోకాస్ట్ ఈఎంఐ ఇంకా ఎన్నో ప్రయోజనాలు అందిస్తున్నామన్నారు. ప్రైమ్ సభ్యులు వేగవంతమైన ఉచిత అదే రోజు డెలివరీలను 10లక్షల ఉత్పత్తులపై 40 లక్షల ఉత్పత్తులపై మరుచటి రోజు డెలివరీ లభిస్తుందన్నారు. హోలీ షాపింగ్ స్ప్రీని అమెజాన్ ఇండియా వారి హోలీ స్టోర్‌తో చాలా రాయితీలు ఉన్నాయన్నారు.

## బ్లాక్ ఎడిషన్ ఆవిష్కరణ

ఎచ్చెర్ల, మార్చి 10 ప్రభాతవార్త

టొయోటా కిర్లోస్కర్ మోటార్ (టికేఎం) నేడు భారతదేశంలో కొత్త హైలక్స్ బ్లాక్ ఎడిషన్‌ను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. ఇది ఒడిదుడుకుల రోడ్లు మరియు రోజువారీ నగర వినియోగానికి, ఆఫ్-రోడింగ్ అడ్వెంచర్ డ్రైవ్‌లకు బాగా సరిపోయే అద్భుతమైన జీవనశైలి యుటిలిటీ వాహనాన్ని కోరుకునే కస్టమర్ల కోరికలను తీర్చడానికి అభివృద్ధి చెందుతున్న కస్టమర్ అంచనాలను కొనసాగించడానికి రూపొందించబడిందని టొయోటా కిర్లోస్కర్ మోటార్ సేల్స్ సర్వీస్ యూజ్డ్‌కార్ బిజినెస్ వైస్ ప్రెసిడెంట్ వరీందర్ వాధ్వా చెప్పారు. కొత్త హైలక్స్ బ్లాక్ ఎడిషన్ దారి సంప్రదాయ దృఢత్వం, శక్తి మరియు పనితీరును నిలుపుకుంటూ దూకుడు మరియు అధునాతమైన ఆల్‌బ్లాక్ థీమ్‌ను అందించడం లక్ష్యంగా పెట్టుకుందన్నారు.

## చక్కెర కర్మాగారంలో క్రషింగ్ సీజన్ పూర్తి




రేగిడి, మార్చి 10 ప్రభాతవార్త

మండలంలోని సంకిలి ఈఐడి ప్యారి చక్కెర కర్మాగారంలో క్రషింగ్ సీజన్ ఈ నెల 15వ తారీఖుతో పూర్తి అవుతుందని చక్కెర కర్మాగార సీనియర్ జనరల్ మేనేజర్ వెంకట సూర్యతేజ తెలిపారు. ఇంత వరకు సహకరించిన చెరకు రైతులకు సీనియర్ జనరల్ మేనేజర్ వెంకట సూర్యతేజ చక్కెర కర్మాగార యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపారు. ఇప్పటి వరకు సహకరించినట్లు గానే రైతులందరూ ఇకపై కూడా సహకరించాలని రైతులను కోరారు.

## జిల్లా ఫస్ట్, సెకండ్ సాధించిన గీతాంజలి పాఠశాల



జలుమూరు, మార్చి 10 ప్రభాతవార్త

సివి రామన్ సైన్స్‌డే సందర్భంగా విశాఖపట్నం జిల్లా అరి హంత్ జూనియర్ కళాశాల వారు ఎంపిక చేసిన స్కూల్స్ నందు టాలెంట్ టెస్ట్ నిర్వహించినట్లు తిమడాం గీతాంజలి పాఠశాల హెచ్‌ఎం వెలమల రామచంద్రరావు తెలిపారు. జలుమూరు మండలంలోని తిమడాం గీతాంజలి స్కూల్‌కి సంబంధించిన విద్యార్థులు జిల్లా ప్రథమ ద్వితీయ స్థానాలకు గాను శ్రీగాయత్రి, మోహిత్ విజేతలుగా ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. వీరికి విశాఖపట్నంకు చెందిన హరి హంత్ జూనియర్ కళాశాల ఎండి చైతన్య చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. మిగతా విద్యార్థులకు కూడా అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన వారికి కన్సోలేషన్ బహుమతులు ఇచ్చినట్లు తెలిపారు. ప్రిన్సిపాల్ వెలమల రామచంద్రరావు, ఉపాధ్యాయ సిబ్బంది విజేతలకు అభినందనలు తెలిపారు.

## రేపు ఆశీల వసూల నిర్వహణకు బహిరంగ వేలంపాట



ఆముదాలవలస, మార్చి 10 ప్రభాతవార్త

ఆముదాలవలస మున్సిపాలిటీ పరిధిలో ఉన్న రోజువారి మార్కెట్, కమేళా, చింతాడ వారపు సంతలకు సంబంధించి ఆశీలు వసూలు చేసేందుకు 2025-26 ఆర్థిక సంవత్సరంనకు బహిరంగ వేలంపాట నిర్వహించడం జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ పూజారి బాలాజీ ప్రసాద్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 12వ తేదీన బుధవారం ఉదయం 10.30 గంటలకు మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఈ వేలం పాట నిర్వహించబడుతుందన్నారు. ఆసక్తి గల పాటదారులు ఈ వేలంపాటలో పాల్గొనాలని సూచించారు. మరిన్ని వివరాలకు కార్యాలయాన్ని సంప్రదించాలన్నారు.

## ఆక్రమణలో ఆర్‌అండ్‌బి స్థలాలు

### ప్రధాన జంక్షన్‌లు కావడంతో పలు ప్రమాదాలు -చోద్యం చూస్తున్న ఆర్‌అండ్‌బి అధికారులు



ఆముదాలవలస, మార్చి 10 ప్రభాతవార్త:

ఆముదాలవలస పట్టణానికి కిలోమీటర్ దూరంలో ఉన్న పార్వతీశునిపేట జంక్షన్‌లో ఆర్‌అండ్‌బి రోడ్డుకు ఇరువైపులా ఆక్రమణలు పెరుగుతున్నాయి. అలికాం-బత్తిలి ఏబీ రోడ్డు నుంచి పాలకొండ ఏబీ రోడ్డుకు అనుసంధానంగా ఉండే పార్వతీశునిపేట జంక్షన్ వద్ద అనునిత్యం వాహనాలు రాకపోకలు సాగిస్తున్నందున రద్దీగా ఉంటుంది. బత్తిలి నుంచి వచ్చే వాహనాలు శ్రీకాకుళం వైపు వెళ్లేందుకు ఆముదాలవలస పట్టణాన్ని దరి చేరకుండా అతితక్కువ సమయంలో చేరుకునే ఏకైక మార్గం ఇదే. ఇలాంటి రహదారిపై నిత్యం ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. పార్వతీశునిపేట జంక్షన్ మలుపు వద్ద ఎక్కువ స్థలం వాహన రాకపోకలకు కేటాయించడంతో వాటిని కొందరు ఆక్రమణలు చేసి రహదారి మలుపును మూసి వేస్తున్నారు. రోడ్డుపై పాకలు వేస్తూ ముందు వాహనాలను పార్కింగ్ చేయడం వలన వాహన రాకపోకలకు అంతరాయం కలుగుతుంది. పట్టణానికి దగ్గరగా ఉన్న ఈ జంక్షన్‌లో భూముల ధరలు ఎక్కువగా ఉన్నందున ఆర్‌అండ్‌బి రోడ్డుపై ఆక్రమణలు పెరుగుతున్నాయి. ఈ ఆక్రమణలపై ఆర్‌అండ్‌బి శాఖ అధికారులు పరిశీలన చేసి తగు చర్యలు తీసుకోవాలని పలువురు వాహనదారులు కోరుతున్నప్పటికీ అధికారులు పట్టించుకోవడం లేదని పరిసర ప్రాంత ప్రజలు అంటున్నారు. ఈ జంక్షన్‌లో పరిసర ప్రాంత ప్రజలు వచ్చి షాపులు అక్రమంగా నిర్మించి అద్దెలకు ఇవ్వడంతో ఈ జంక్షన్‌లో గిరాకీ బాగా పెరిగింది. దీంతో పాటు కొత్తూరు, ఇతర ప్రాంతాల నుంచి ఇసుక రాత్రి పగలు తేడా లేకుండా లారీల్లో వస్తుండడంతో ఈ జంక్షన్‌లో ఇటీవల పలు ప్రమాదాలు జరిగాయి. వీటితో పాటు ఇసుక లారీలు ఈ ప్రాంతంలో కూరుకుపోయాయి. ఇంత జరుగుతున్నా ప్రజల సమస్యలను అధికారులు పట్టించుకోవడం లేదని పలువురు ముక్తకంఠంతో చెబుతున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి ఇక్కడ అక్రమంగా నిర్మిస్తున్న బడ్డీలను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

## కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించాలి



రేగిడి, మార్చి 10 ప్రభాతవార్త

కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించాలని బూరాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్లు రీనా చౌదరి చలమయ్యలు అన్నారు. ప్రతి నెల 9వ తేదీన గర్భవతి మహిళలకు ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తున్నట్లు బూరాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు ఎస్.చలమయ్య, రీనా చౌదరిలు తెలిపారు. గర్భవతులు వడదెబ్బకు గురి కాకుండా ఉండడానికి తీసుకోవల్సిన జాగ్రత్తలు గూర్చి వివరించారు. ప్రతి గర్భిణీ స్త్రీ క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని, ముఖ్యంగా ప్రమాదకర గర్భిణీస్త్రీలు ప్రతినెల 9 మరియు 10వ తేదీల్లో ప్రసూతి వైద్య నిపుణులతో తనిఖీలు చేయించుకోవాలని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో యుఎస్‌జి, టిఫా స్కానింగ్ ఉచితంగా చేస్తారని తెలిపారు. ప్రతి గర్భిణీ స్త్రీ ఈ సదుపాయంను వినియోగించుకోవాలని సూచించారు. హెచ్‌ఐవి, సిఫిలిస్, గర్భస్థ మధుమేహం, టీబీ మొదలగు పరీక్షలు చేయించుకోవాలని మరియు ప్రతి గర్భిణీ స్త్రీ కిల్కారి మొబైల్ అకాడమీ వాయిస్ కాల్స్‌ను గర్భవతి అయిన 4వ నెల నుంచి ప్రసవానంతరం బిడ్డకు సంవత్సర కాలం వచ్చేంత వరకు తప్పనిసరిగా సూచనలు పాటించాలని అన్నారు. బిడ్డకు బిడ్డకు మధ్య మూడు సంవత్సరాలు అంతరం పాటించాలని మరియు కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించాలని సూచించారు. 16 మందికి తనిఖీలు చేసి ఆరోగ్యపరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓ రాధాకృష్ణ, పిహెచ్ ఎస్.సావిత్రి, ఆశా కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## ఐటీడీఏ ప్రజా గ్రీవెన్స్‌కు 61 వినతులు



సీతంపేట, మార్చి 10 ప్రభాతవార్త

ఐటీడీఏ ఎస్ఆర్ శంకరన్ సమావేశ మందిరంలో ప్రాజెక్ట్ అధికారి సి.యశ్వంత్‌కుమార్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. 61 మంది వినతిపత్రాలు సమర్పించారు. ఈతమానుగూడ గ్రామానికి చెందిన సవర సింహాచలం వైద్యశాఖలో ఉద్యోగం ఇప్పించవల్సిందిగా ఎర్రకువ్వారిగూడ గ్రామానికి చెందిన సవర త్రినాథ్ ఎన్టీఆర్ అడ్వెంచర్ పార్కులో చిన్న షాప్ పెట్టుకొనుటకు అనుమతి ఇప్పించవల్సిందిగా కుసిమి గ్రామానికి చెందిన నిమ్మక వరహాలు కుసిమి గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఈఈ రమాదేవి, పీహెచ్ఓ వెంకట గణేష్, డిప్యూటీ డీఈఓ కుమార్, పశుసంవర్ధక శాఖ ఏడి శ్రీనివాసరావు, ఉపాధిహామీ ఏపీడీ శ్రీహరిరావు, ట్రాన్స్‌కో ఈఈ కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నడగాంలో ఘనంగా పలు ఆధ్యాత్మిక కార్యక్రమాలు



నరసన్నపేట, మార్చి 10 ప్రభాతవార్త

నరసన్నపేట మండలం నడగాం గ్రామంలో వెలసియున్న శ్రీశివ కేశవులకు అభేదంగా ఒకేరోజున సీతారాముల కళ్యాణం, పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం కనుల పండుగలా నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు కీర్తిశేషులు రాడ మోహనరావు, లుకలాపు వెంకటకృష్ణమనాయుడుల దివ్య ఆశీస్సులతో సర్పంచ్ జల్లు శిల్పా మాధురి, గ్రామ పెద్దలు, పురజనులు, యువకులు యావన్మంది ఘనంగా నిర్వహించారు. కోదండ రామస్వామి కళ్యాణం, ఉమా నీలకంఠేశ్వరస్వామి వారి కళ్యాణం 108 మంది దంపతులచే నిర్వహించారు. సోమవారం మహా అన్నదాన ప్రసాదంను నారాయణ సేవను నిర్వహించారు. బ్రహ్మశ్రీ జ్యోష్యుల కూర్మనాథ శర్మ ఆధ్వర్యంలో రామాలయ అర్చకులు నేతేటి గోవిందరాజు శర్మ, శివాలయ అర్చకులు కొమ్మూరి లింగరాజుస్వామి పర్యవేక్షణలో గ్రామ పురోహితులు బంకుపల్లి ప్రసాద్ శర్మ నిర్వహించారు. మూడు రోజులు జరిగే ఈ కార్యక్రమంలో స్వామి వారి కళ్యాణాలు, మహా అన్నప్రసాద వితరణ, బుర్రకథలు, శివ బాగోతం, జాతర, పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.

## ఫీజు పోరుబాట పోస్టర్ విడుదల



ఆముదాలవలస, మార్చి 10 ప్రభాతవార్త

విద్యార్థులకు ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలు అయినప్పటికీ ఏ ఒక్క ఫీజు రీయంబర్స్‌మెంట్ విద్యార్థులకు అందలేదని వైఎస్సార్‌సీపీ నియోజకవర్గం సమన్వయకర్త చింతాడ రవికుమార్ అన్నారు. సోమవారం సాయంత్రం వైఎస్సార్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో ఫీజులపై పోరుబాట పోస్టర్లు విడుదల చేశారు. ఈసందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ ఈ నెల 12వ తేదీన ఫీజులపై నిరసన కార్యక్రమం చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గం కార్యకర్తలు అందరూ హాజరవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుంపల శ్యామలరావు, బొడ్డేపల్లి అజంతాకుమారి, గురుగుబెల్లి శ్రీనివాసరావు, బొడ్డేపల్లి పద్మజ, రమణమూర్తి, పొడుగు శ్రీనివాసరావు, కూన రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## చత్తీస్‌ఘడ్ తెలుగు మహాసభల్లో ఉత్తరాంధ్ర జానపదాలు



సోంపేట, మార్చి 10 ప్రభాతవార్త

రాయపూర్, చత్తీస్‌ఘడ్ తెలుగు ద్వితీయ మహాసభల్లో పలాస ప్రాంతానికి చెందిన కళాకారుల బృందం పలు జానపద పాటలతో సభను ఉర్రూతలూగించారు. నోము నోమున్నాల తుమ్మెదలా,మేము కళాకారులం, మందులోడా, వాకిట పూసిన వాడంబరాలు, వెళ్లిపోతావ్ రా మనిషి, చిన్నక్కో ఉద్దానం చూడు పలు పాటలు చత్తీస్‌ఘడ్ తెలుగు ప్రజలకు ఆనంద డోలికలు కలిగించారు. గిడుగు రామ్మూర్తి కళాపీఠం కన్వీనర్ సిస్టు మనోజ్ నేతృత్వంలో ఆంధ్రప్రదేశ్ జానపద కళాకారుల సంఘం ప్రధాన కార్యదర్శి కుమార్ నాయక్, జన జాగృతి వ్యవస్థాపకులు తెప్పల కృష్ణమూర్తి, ప్రముఖ రచయిత వంకల రాజారావు, ప్రముఖ రచయిత శివజ్యోతి అరుణోదయ సేవా సంఘ కార్యదర్శి సోర్ర రామారావు, కోరస్ వాయిద్య సహకారాన్ని అందించారు.



# శ్రీకాకుళం వార్త

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం





సంతబొమ్మాళి, మార్చి 10 ప్రభాతవార్త

రైలు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి కాలు పోగొట్టుకున్న సంతబొమ్మాళి గ్రామానికి చెందిన దూబ అప్పన్నకు పలువురు సాయం అందించేందుకు ముందుకొచ్చారు. దూబ జగ్గమ్మ కుమారుడైన దూబ అప్పన్న గతంలో ట్రైన్ నుంచి జారిపడడం వలన పూర్తిగా కాలు తొలగించడం జరిగింది. నిరుపేద అయిన అప్పన్న కుటుంబం పోషించేవాడు మంచానికే పరిమితం కావడంతో ఇలాంటి కుటుంబానికి ఆదుకోవడానికి పలువురు ముందుకు వచ్చి విరాళాలు సేకరించిన 24 వేల 400 రూపాయలు ఆ బాధిత కుటుంబానికి సోమవారం అందించారు. ఈ సాయం అందించిన వారిలో కానూరు ఆనందరావు, దాచేటి నూకరాజు, చింతలపూడి అప్పన్న, కొన్న వెంకటరమణ పాల్గొన్నారు.

## మండపల్లి పరీక్షాకేంద్రానికి ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించండి



ఇచ్ఛాపురం, మార్చి 10 ప్రభాతవార్త

మండపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పరీక్షా కేంద్రం ఏర్పాటు కావడంతో ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలని మండపల్లి సర్పంచ్ ప్రతినిధి పిట్ట శశిరేఖ మామయ్యరెడ్డి కోరారు. ఈ మేరకు జిల్లా గ్రీవెన్స్ సెల్‌లో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. పదవ తరగతి పబ్లిక్ పరీక్షలు రాసే విద్యార్థులు ప్రభుత్వం ఆర్టీసీ ఉచిత బస్సు సౌకర్యం కల్పించడంతో కొళిగాం, భిర్లంగి రత్తకన్న పాఠశాల విద్యార్థులు సుమారు 200మంది పది కిలోమీటర్ల దూరం నుంచి పరీక్ష రాసేందుకు హాజరవుతున్నారని, వీరికి బస్సు సౌకర్యం లేకపోవడంతో ఉచిత సేవలు వినియోగించుకోలేకపోతున్నారని చెప్పారు. బస్సు సౌకర్యం కల్పించాలని కోరారు.

## పూడికతీత పనులు పరిశీలన



ఇచ్ఛాపురం, మార్చి 10 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధి బంగ్లారోడ్డు జంక్షన్‌లో పూడికతీత పనులను కమిషనర్ ఎన్.రమేష్ పరిశీలించారు. కాలువల్లో చాలా ఏళ్లుగా పేరుకుపోయిన పూడిక వల్ల ఇబ్బందులు ఎదురు కావడంతో శానిటరీ సూపర్‌వైజర్ ఉపేంద్ర పర్యవేక్షణలో స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. ఈ పనులు కమిషనర్ రమేష్ పరిశీలించారు.

## జనసేన ఆవిర్భావ దినోత్సవ సభకు తరలి రండి

### -ఛలో పిఠాపురం పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జయకృష్ణ



వీరఘట్టం, మార్చి 10 ప్రభాతవార్త

ఈ నెల 14వ తేదీన పిఠాపురం దగ్గర చిత్రాడలో జరగనున్న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభకు తరలి రావాలని ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ పిలుపునిచ్చారు. సోమవారం మండలంలోని ఆయన స్వగృహం ఎం.రాజపురం గ్రామంలో ఛలో పిఠాపురం పోస్టర్‌ను ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడారు. అంగరంగ వైభవంగా జరుపుకుంటున్న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని కలిసికట్టుగా అత్యంత ఘనంగా విజయవంతం చేయాలని పాలకొండ నియోజకవర్గం జనసేనపార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఆవిర్భావ దినోత్సవ విజయోత్సవ సభను విజయవంతం చేసేందుకు పాలకొండ నియోజకవర్గ ముఖ్య నాయకులు, మండల అధ్యక్షులు, పట్టణ నాయకులు, గ్రామ నాయకులు, జనసైనికులు వీర మహిళలు ప్రతి ఒక్కరు తమ బాధ్యతగా తరలి రావాలన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్‌కళ్యాణ్ పేరు ప్రపంచ వ్యాప్తంగా చర్చించుకునే విధంగా కని విని ఎరుగని రీతిలో ఘనంగా నిర్వహించుకునేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని నియోజకవర్గం జనసేన కుటుంబ సభ్యులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి జనసేన జాని, క్రియాశీలక వాలంటీర్ మత్స పుండరీకం, టౌన్ నాయకులు కర్నేన సాయిపవన్, ఉదయాన చరణ్, సిరాపు నాగరాజు, పుప్పాల పురుషోత్తం, దత్తి గోపాల్, మెడిద సందీప్, బొమ్మాళి వినోద్, రౌతు నవీన్, రాజాపుకుమార్, నిడగంటి ఉమా, పాలక వినోద్ పాల్గొన్నారు.

## 10 గ్రామాలకు సెల్ టవర్ సిగ్నల్స్ కల్పించండి

సీతంపేట, మార్చి 10 ప్రభాతవార్త

సీతంపేట మండలంలో పాత సామరెల్లి పంచాయతీ పరిధిలో ఉన్న 10 గ్రామాలకు సెల్ టవర్ సిగ్నల్స్ లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని సెల్ టవర్‌ను ఏర్పాటు చేసి సిగ్నల్స్ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని మన్య ప్రగతి అధ్యక్షులు గేదెల జనార్ధనరావు జిల్లా కలెక్టర్ దృష్టికి సోమవారం తీసుకు వెళ్లారు. గిరిజన బాలికల ఉన్నత పాఠశాల, సచివాలయం, హెల్త్ సబ్‌సెంటర్, రైతు భరోసా కేంద్రం, జిసిసి, అంగన్వాడీ కేంద్రాలు ఉన్నాయి. ప్రతినిత్యం వీటి నిర్వహణ అంత ఆన్‌లైన్‌లో పొందుపర్చడంతో ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అత్యవసర సమయంలో సమాచారం కూడా చేరవేసే పరిస్థితి లేకుండా పోతుందని వెంటనే ఈ పది గ్రామాలకు సెల్ టవర్ సిగ్నల్స్ వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మన్య ప్రగతి ప్రధాన కార్యదర్శి ఉమామహేశ్వరరావు, శంకరరావు, కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శుల పనిభారం తగ్గించాలి



సంతబొమ్మాళి, మార్చి 10 ప్రభాతవార్త

గ్రామ పంచాయతీ కార్యదర్శుల విధుల్లో పనిభారం ఎక్కువగా ఉందని పనిభారం తగ్గించాలని మండల పంచాయతీ కార్యదర్శులు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం సంతబొమ్మాళి వచ్చిన టెక్కలి డిఎల్‌పీఓ ఆర్.గోపిబాలకు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో మండల పంచాయతీ కార్యదర్శుల సంఘ అధ్యక్షుడు దుంప శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడు ఉమాపతి పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## గొప్ప సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే



రేగిడి, మార్చి 10 ప్రభాతవార్త

నవ సమాజ నిర్మాణానికి, సమ సమాజ స్థాపనకు సావిత్రిబాయి పూలే ఎంతగానో కృషి చేశారని దళిత, బహుజన జేఏసీ నేతలు కొనియాడారు. సావిత్రిబాయి పూలే 128 వర్ధంతి సందర్భంగా జేఏసీ నేతలు సోమవారం సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. దళిత, బహుజన జేఏసీ ఉత్తరాంధ్ర అధ్యక్షులు, డివిఎంసి సభ్యులు మజ్జి గణపతి మాట్లాడుతూ నిమ్న వర్గాల అభ్యున్నతికి కులమత బేధాలు లేకుండా ఎంతగానో కృషి చేశారన్నారు. 1873లో తన భర్త మహాత్మా జ్యోతిరావు పూలే సత్యశోధక సమాజ్‌ను స్థాపించి బాల్య వివాహాలకు, మూఢనమ్మకాలకు, సతిసహగమనానికి వ్యతిరేకంగా పునర్వివాహాల కొరకు, అసమాన బ్రాహ్మణ వ్యవస్థకు వ్యతిరేకంగా బలమైన ఉద్యమాన్ని సావిత్రిబాయి పూలే నడిపారని వివరించారు. దళిత సేనా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం.గణపతిరావు మాట్లాడుతూ అట్టడుగు వర్గాల మహిళలకుచదువు, సంపద, సమస్త హక్కుల కోసం సమాజ కట్టుబాట్లను బ్రాహ్మణవాద సంప్రదాయాలను ఆదిపత్యం వర్గాలను ధిక్కరించి భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలుగా 1848లో మే 12న బహుజనుల కోసం మొదటి పాఠశాలను స్థాపించి విద్య ఉద్యమాన్ని ఆమె ప్రారంభించారన్నారు. 1831 జనవరి 3 సావిత్రిబాయి జన్మించి ఎన్నో సేవా కార్యక్రమాలు చేసి సామాజిక విప్లవకారిణిగా ప్రపంచ చరిత్రలో నిలిచారన్నారు. దేశంలో గొప్ప సంఘ సంస్కర్తగా, బహుజన వాదిగా పోరాటాలు చేసి 1897 మార్చి 10న మరణించారని గణపతిరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో దళిత, బహుజన నాయకుల చిత్రి, గంగులు, మజ్జి ఉదయరామ్, సిర్లి రాజు, తిర్లంగి సంహాచలం, పెంటయ్య, సింహాచలం, మురళి, జార్జి, అప్పలరాము, సింహాచలం, సాయి, చిన్న, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

